అనునిత్యం జనపక్షం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
శనివారం 01 ఏప్రిల్ 2023


## అధ్యక్ష, ఉపాధ్యక్షులపై అవిశ్వాస తీర్మానం

నవతెలంగాణ - సిర్పూర్(టీ)

సిర్పూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అత్యవసర కార్యవర్గ సమావేశంలో అధ్యక్షుడు, ఉపాధ్యక్షులపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టినట్టు సీఈఓ రాకేష్ తెలిపారు. శుక్రవారం వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో ప్రస్తుత అధ్యక్షుడు మానెపెల్లి బాపు, ఉపాధ్యక్షుడు తులసీరాంపై సంఘం డైరెక్టర్‌లు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టారు. పాలకవర్గం, సంఘం సభ్యులకు అందుబాటులో ఉండడం లేదని, పతాకావిష్కరణకు, సహకార వారోత్సవాలకు, సంఘం అవసరాల నిమిత్తం అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు హాజరు కావడంలేదని, రైతుల సమస్యలు పట్టించుకోవడంలేదని డైరెక్టర్లు తెలిపారు. దీంతో వారిద్దరిపై 10 మంది డైరెక్టర్‌లు తీర్మానం ప్రవేశపెట్టినట్టు సీఈఓ పేర్కొన్నారు. తీర్మాన పత్రాన్ని జిల్లా సహకార అధికారికి పంపిస్తామన్నారు.

## పదవీ విరమణ పొందిన నర్సమ్మకు సన్మానం

నవతెలంగాణ - రెబ్బెన

బెల్లంపల్లి ఏరియాలోని జీఎం కార్యాలయంలో జనరల్ మజ్దూర్‌గా పనిచేస్తూ పదవీ విరమణ పొందుతున్న నక్క నర్సమ్మను అధికారులు, కార్యాలయ ఉద్యోగులు శుక్రవారం శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పర్సనల్ మేనేజర్ లక్ష్మణ్‌రావు మాట్లాడుతూ పదవీ విరమణ పొందిన ఉద్యోగులు విశ్రాంతి జీవితాన్ని సంతోషంగా గడపాలని సూచించారు. విధుల పట్ల నర్సమ్మ అంకిత భావాన్ని కొనియాడారు. కార్యక్రమంలో టీబీజీకేయస్ వైస్ ప్రెసిడెంట్ మల్రాజ్ శ్రీనివాస్, సెక్యూరిటీ మేనేజర్ ఎస్‌జీఎస్‌వి వరప్రసాద్, డీజీఎం ఐఈడీ ఉజ్వల్ కుమార్ బెహారా, డీజీఎం ఎస్అండ్ఎ శ్రీరామారావు, సీనియర్ పర్సనల్ అధికారి జీకే కిరణ్‌కుమార్, ఫిట్ కార్యదర్శి గడ్డం రవీందర్, జీఎం కార్యాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రయాణం..మరింత ప్రియం..!

- రహదారులపై టోల్ ఛార్జీలు పెంచిన కేంద్రం
- నేటి నుంచి పెరిగిన ధరలు అమల్లోకి
- ఆందోళన వ్యక్తం చేస్తున్న వాహనదారులు
- ప్రజలపైనే భారం మోపేందుకు సన్నద్ధం

**ప్రజలకు ప్రయాణం మరింత ప్రియం కానుంది. కేంద్రప్రభుత్వం టోల్ ఛార్జీలను 5శాతం పెంచడంతో ఈ భారం చివరకు ప్రజలపైనే పడనుంది. పెరిగిన ధరలు శనివారం నుంచి అమల్లోకి రానున్నాయి. ఇప్పటికే జాతీయ రహదారులపై టోల్ ఛార్జీలను చెల్లించేందుకు అవస్థలు పడుతున్న వాహనదారులపై కేంద్రం మరింత ఆర్థికభారం మోపింది. ఇప్పటికే పెరిగిన ధరలతో బెంబేలెత్తుతున్న సామాన్యులు కేంద్రం తీసుకున్న తాజా నిర్ణయంతో మరింత ఇబ్బందులు ఎదుర్కోనున్నారు. కార్లు, సుమోలు తదితర వాహనాలు కొనుగోలు చేసి ఉపాధి పొందుతున్న వేలాది మంది వాహనదారులకు ఈ నిర్ణయం తలకుమించిన భారంగా మారనుంది. చివరకు ఈ భారం ప్రయాణికులపైనే పడే అవకాశం కనిపిస్తోంది. మరోపక్క ఇప్పటికే నష్టాల ఊబిలో కూరుకుపోయిన ఆర్టీసీకి సైతం ఈ సమస్య తప్పేలా కనిపించడం లేదు. చివరకు ఈ భారాన్ని ప్రయాణికులపైనే పడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.**

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

కేంద్రప్రభుత్వం టోల్ ఛార్జీలు పెంచుతూ నిర్ణయం తీసుకోవడం వాహనదారులకు ఇబ్బందికరంగా మారుతోంది. టోల్ ఛార్జీలను 5శాతం పెంచుతూ నిర్ణయం తీసుకోవడంతో ఈ భారం చివరకు ప్రజలపైనే పడనుంది. జాతీయ రహదారిపై ప్రయాణించాలంటేనే భయపడాల్సిన పరిస్థితి వస్తోంది. ఇప్పటికే టోల్ ఛార్జీల భారంతో సతమతమవుతున్న వాహనదారులపై కేంద్రం ఛార్జీల రూపంలో వడ్డించడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉన్న ఉపాధి దూరమయ్యే పరిస్థితి వస్తుందని ఆవేదన చెందుతున్నారు. ఉపాధి కోసం అనేక మంది యువత రవాణా రంగాన్ని ఎంచుకుంటున్నారు. కార్లు, సుమోలు కొనుగోలు చేసి ప్రయాణికులను వివిధ ప్రాంతాలకు తీసుకెళ్తూ ఉపాధి పొందుతున్నారు. ఇప్పటికే డీజిల్, పెట్రోల్ ధరలు పెరగడంతో పాటు తాజా టోల్ ఛార్జీలు కూడా పెరగడంతో వాహనదారులు బెంబేలెత్తుతున్నారు. తాజాగా టోల్ ఛార్జీల ధరలు పెరగడంతో ప్రయాణ ధరలు కూడా సహజంగానే పెరుగుతుంటాయి. ఈ ఆర్థిక భారం చివరకు ప్రజలపైనే పడుతుండటంతో తమ ఉపాధికి ఎక్కడ అవరోధాలు వస్తాయోనని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే సరైన గిరాకీ లేక ఇబ్బందులు పడుతుండగా తాజా నిర్ణయం మరింత భారంగా మారనుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

**ఆర్టీసీకి తప్పని భారం..!**

ప్రజా రవాణా సంస్థగా పిలువబడే ఆర్టీసీకి కూడా ఈ టోల్ ఛార్జీల సెగ తగలనుంది. ఒక్కో టోల్ ప్లాజా వద్ద ఒక్కో రకమైన ధరలు వసూలు చేస్తుంటారు. కార్లు, ఐచర్ వాహనాలతో పాటు లారీలు, భారీ వాహనాలు ఇలా వాటి రకాలను పరిగణనలోకి తీసుకొని టోల్ ఛార్జీలు వేస్తుంటారు. రూ.100 నుంచి మొదలుకొని రూ.670వరకు వసూలు చేస్తుంటారు. ఇందులోనూ వాయా వాహనాలు రాకపోకలు సాగించే సమయాన్ని కూడా పరిగణనలోకి తీసుకొని తీసుకొని ఛార్జీలు విధిస్తుంటారు. ఈ ప్రభావంపై వస్తు రవాణాపై పడుతుంటం కారణంగా చివరకు ప్రజలే వాటిని భరించాల్సిన పరిస్థితి ఉంటుంది. జాతీయ రహదారులపై రోజూ వందల సంఖ్యలో నడిచే ప్రభుత్వ రంగ సంస్థ ఆర్టీసీకి కూడా కేంద్రం తాజా నిర్ణయం తలకుమించిన భారంగా మారుతోంది. రోజూవారీగా ఒక్కో బస్సుకు రూ.125 నుంచి రూ.200వరకు ఈ టోల్‌ట్యాక్స్ చెల్లిస్తుంటారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రయాణించే వందలాది బస్సులు ఈ ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుంది. దీంతో సంస్థపై పడే భారాన్ని చివరకు ప్రయాణికులపైనే వేసే అవకాశం కనిపిస్తోంది. దీంతో ఎటొచ్చి సామాన్య ప్రజలకే ఇబ్బందికరంగా మారుతుంది. ఇప్పటికే నిత్యావసర సరుకులు, వస్తువుల ధరల పెంపుతో అవస్థలు పడుతున్న జనానికి కేంద్రం తాజా నిర్ణయం మరింత అవస్థలకు గురిచేసేలా మారింది.



**టోల్ ఛార్జీలతో ఆర్థిక భారం : స్వామి, వాహనదారుడు**



ఆదిలాబాద్ నుంచి హైదరాబాద్ వెళ్లాలంటే ఇప్పటికే రూ.700వరకు టోల్ ఛార్జీలు చెల్లించాల్సి వస్తోంది. దీంతో కిరాయి అధికమవుతుందని ప్రయాణించేందుకు జనాలు సంకోచిస్తున్నారు. తాజాగా కేంద్రం టోల్‌ఛార్జీలను మరింత పెంచడంతో తమ ఉపాధిపై ప్రభావం పడే అవకాశం ఉంటుంది. ప్రయాణికులకు ఈ సమస్య ఎదురవుతుంటుంది. కేంద్ర ప్రభుత్వం వెంటనే పెంచిన ధరలను తగ్గిస్తే బాగుంటుంది.

## కుల వివక్షతకు తావివ్వొద్దు



నవతెలంగాణ-కోటపల్లి

కుల వివక్షకు తావివ్వొద్దని అదనపు కలెక్టర్ మధుసూధన్ అన్నారు. చెన్నూర్ మండలం బావురావుపేట గ్రామంలో శుక్రవారం పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. ప్రజలెవరూ కుల వివక్షతకు తావివ్వొద్దన్నారు. సమాజంలో అందరూ సమానమే అన్నారు. ఎక్కడైన కులవివక్ష పాటిస్తే చట్టపరమైన శిక్ష అనుభవిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్ దేశ్‌పాండే, ఎస్ఐ సౌజన్య, సర్పంచ్ ముత్యాల మౌనిక, ఆర్ఐ స్వప్న, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**పెంచికల్‌పేట్ :** మండలంలోని కొండపెల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో పౌరహక్కులపై అవగాహన కార్యక్రమాన్ని తహసీల్దార్ సరిత, సర్పంచ్ ఉపాసి సంజీవ్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పౌరులకు అనేక హక్కులున్నాయని, యువత హక్కులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ విజయకుమార్, ఏఈఓ శ్రీవిద్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

**తాండూర్ :** ప్రజలు ఐకమత్యంతో గ్రామాల అభివృద్ధికి తోడ్పాటునందించాలని తహసీల్దార్ కవిత సూచించారు. ఆమె శుక్రవారం గిరిజన గ్రామం నర్సాపూర్ పంచాయతీలో పౌర హక్కుల దినోత్సవంలో పాల్గొని మాట్లాడారు. కుటుంబ వ్యవహారాలలో పిల్లలు వారి హక్కులను, బాధ్యతలను తెలిసేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని తెలిపారు. పిల్లలను పనిలో కాకుండా బడిలో ఉంచాలని తెలిపారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. అందుకుగాను అంగన్వాడీల ద్వారా పౌష్టికాహారం అందించి వారిని విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు విద్యా అవకాశాలు కల్పిస్తోందన్నారు. ప్రభుత్వ దృష్టిలో బాల్యవివాహాలు నేరమని, తొందరపడి వివాహాలు చేయొద్దని తెలిపారు. గిరిజనులు హక్కులు, చట్టాలను ఉపయోగించుకొని అభివృద్ధి చెందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ సర్పంచ్ జంగుబాయి, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, ఎస్సై సమ్మయ్య, ఆర్ఐ ఏజాజోద్దీన్, పంచాయతీ సెక్రటరీ సాదుల్లా పాల్గొన్నారు.

## పోషణ్ అభియాన్ ప్రారంభం

నవతెలంగాణ-రామకృష్ణాపూర్

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని భగత్‌సింగ్‌నగర్‌లో ప్రారంభించారు. సిడిపిఓ స్వరూప, సూపర్‌వైజర్ సరిత, కౌన్సిలర్ ఎర్రబెల్లి ప్రేమలత, అంగన్వాడీ టీచర్ పుష్ప జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీడీపీఓ, కౌన్సిలర్ మాట్లాడుతూ నిత్య జీవితంలో చిరుధాన్యాలు తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని మెరుగు పరుచుకోవచ్చని తెలిపారు. చిరుధాన్యాలు తీసుకోవడం ద్వారా అనేక రకాల అనారోగ్య సమస్యల నుండి బయట పడవచ్చని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గర్భిణులు, బాలింతలు పూర్తి ఆరోగ్యంతో ఉండేందుకు, శిశు మరణాలను తగ్గించడానికి కృషి చేస్తోందని తెలిపారు. కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యురాలు రజియా, అంగన్వాడీ టీచర్లు గీత, దేవమ్మ, వార్డు మహిళలు పాల్గొన్నారు.

## అటవీశాఖ ఆధ్వర్యంలో వనదర్శని



నవతెలంగాణ - హాజీపూర్

అటవీ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం హాజీపూర్ నర్సరీలో శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులకు వన దర్శిని కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లక్సెట్టిపేట్ ఎఫ్ఆర్ఓ స్వామి, హాజీపూర్ డీఆర్వో జమీల్, టీకన్నపల్లి ఎఫ్‌బీఓ ఉషారాణి పాల్గొన్నారు. మొక్కలు వాటి ప్రాముఖ్యత గురించి, వాటిని పెంచుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు, చెట్లను నరకడం వల్ల వచ్చే అనర్థాల గురించి విద్యార్థులకు వివరించారు.

## ఉద్యోగులకు పదవీ విరమణ సహజం

నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఉద్యోగంలో పదవీ విరమణ సహజమని ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు కలవేణి శంకర్ అన్నారు. ఆర్టీసీలో 32 సంవత్సరాలు సేవలందించి పదవి విరమణ పొందిన ఎంప్లాయిస్ యూనియన్ ఆసిఫాబాద్ డిపో సెక్రటరీ దివాకర్ దంపతులను సీపీఐ జిల్లా కార్యదర్శి బద్రి సత్యనారాయణ, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్‌తో కలిసి జిల్లా కేంద్రంలో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసీలో 32 సంవత్సరాలు వివిధ హోదాలో పనిచేసి కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేశారని తెలిపారు. ఆర్టీసీలో ఎంప్లాయిస్ యూనియన్ బలోపేతం కోసం కీలకంగా వ్యవహరించారని తెలిపారు.

## వేలం పాట వాయిదా

నవతెలంగాణ - సిర్పూర్(టి)

సిర్పూర్ మేజర్ గ్రామ పంచాయతీ వారసంత వేలం పాట శుక్రవారం నిర్వహించగా ఎక్కువ మొత్తంలో డిపాజిట్ దారులు పాల్గొనకపోవడంతో నిలిపివేసినట్టు గ్రామ పంచాయతీ ఈఓ కృష్ణమూర్తి తెలిపారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికిగాను వారసంత వేలం నిర్వహించగా గతంలో రూ.4.60 లక్షలు రాగా ఈ ఆర్థిక సంవత్సరంలో గ్రామ పంచాయతీ వేలం సవాల్ రూ.4.40 లక్షలకు నిర్వహించారు. ఇద్దరు మాత్రమే డిపాజిట్ చెల్లించి రూ.3.50లక్షల వరకే పాట పాడారు. గ్రామ పంచాయతీ అంచనా ప్రకారం వేలం జరగకపోవడంతో రెండో వేలం పాట కోసం వాయిదా వేశామని తెలిపారు.

## 3న వేలం పాట

నవతెలంగాణ - సిర్పూర్(టి)

హుడ్కిళి గ్రామ పశువుల సంత వేలం పాటను 3న నిర్వహించనున్నట్టు పంచాయతీ కార్యదర్శి దిలీప్ సర్కార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మధ్యాహ్నం 2గంటలకు గ్రామ పంచాయతీ ఆవరణలో వేలం పాట నిర్వహిస్తామన్నారు. వేలంలో పాల్గొనే వ్యక్తులు గ్రామ పంచాయతీకి ఎటువంటి బకాయిలు ఉండకూడదని తెలిపారు. ముందుగా రూ.50వేల డిపాజిట్ చేయాలన్నారు.

## పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

- ఆసిఫాబాద్ కలెక్టర్ బొర్కడే హేమంత్



నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఏప్రిల్ 3 నుండి ప్రారంభం కానున్న 10వ తరగతి వార్షిక పరీక్షలను జిల్లాలో సజావుగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ బొర్కడే హేమంత్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో జిల్లా అదనపు కలెక్టర్ రాజేశం, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్‌తో కలిసి చీఫ్ సూపరింటెండెంట్ ఆఫ్ డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్, అదనపు శాఖ అధికారులు, సిట్టింగ్ స్క్వాడ్, రూట్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10వ తరగతి వార్షిక పరీక్షల నిర్వహణకు జిల్లాలో 39 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో 7,151 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. అన్ని పరీక్ష కేంద్రాలలో పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని, ప్రతి పరీక్ష కేంద్రంలో చీఫ్ సూపరింటెండెంట్ గదులలో సీసీ కెమెరా ఏర్పాటు చేయాలని తెలిపారు. పరీక్షలలో విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరు బాధ్యతగా తమకు కేటాయించిన విధులను నిర్వర్తించాలని, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ఏప్రిల్ 3 నుండి 13 వరకు జరగనున్న 10వ తరగతి వార్షిక పరీక్షలను విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పరీక్షా కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఎండ తీవ్రత దృష్ట్యా తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని, విద్యార్థులు ఆకస్మాత్తుగా అనారోగ్యానికి గురైతే వెంటనే చికిత్స అందించేందుకు వైద్య సిబ్బంది, అవసరమైన మందులను అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. విద్యార్థులు సమయానికి ముందే పరీక్ష కేంద్రాన్ని చేరుకునేలా ప్రణాళికలు అమలు చేయాలని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయడంతో పాటు పరీక్ష కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచాలని, పరీక్ష సమయంలో విద్యుత్ అంతరాయం లేకుండా సంబంధిత శాఖ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. సమావేశంలో పరీక్ష కోఆర్డినేటర్ ఉదయభాను, పరీక్షల ముఖ్య పర్యవేక్షకులు, అదనపు పర్యవేక్షకులు, స్క్వాడ్, రూట్ అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా వీడ్కోలు సమావేశం

నవతెలంగాణ - కౌటాల

మండలంలోని గుండాయిపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు గావుడె హన్మంతు ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు తొమ్మిదో తరగతి విద్యార్థులచే ఘనంగా వీడ్కోలు సమావేశం ఏర్పాటుచేశారు. పదో తరగతి విద్యార్థులు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ వచ్చే సంవత్సరం పదో తరగతి చదవబోయే విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదువుకొని ఉత్తమ ఫలితాలు సాధించడానికి కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు, ఉపాధ్యాయులకు, మండలానికి మంచిపేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి చూపరులను ఆకట్టుకున్నారు. పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, పెన్సిళ్ల అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ బట్టి శంకర్, ఉప సర్పంచ్ లాంచు పటేల్, గ్రామస్తులు దిలీప్ పాల్గొన్నారు.

## యువత అభివృద్ధి వైపు అడుగులేయాలి

- రామగుండం సీపీ రెమా రాజేశ్వరి



నవతెలంగాణ-జన్నారం

యువత మంచి చదువులు చదివి, ఉన్నత శిఖరాలను అధిరోహించి అభివృద్ధి వైపు అడుగులు వేయాలని రామగుండం సీపీ రెమా రాజేశ్వరి అన్నారు. శుక్రవారం మండలంలోని అల్లినగర్, దొంగపెల్లి, మల్యాల గిరిజన గ్రామాల్లో ఎస్సై పి సతీష్ ఆధ్వర్యంలో పోలీసులు మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనికి కమిషనర్ మంచిర్యాల డీసీపీ సుధీర్ రామనాథ్ కేకన్‌తో కలిసి హాజరయ్యారు. వారికి గిరిజనులు సాంప్రదాయ పద్ధతిలో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా పోలీసులు మీకోసం కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. యువత చెడు వ్యసనాల వైపు వెళ్లకుండా మంచి చదువులు చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. చదువుకోవడానికి, ప్రభుత్వ ఉద్యోగం లేదా ఏదైనా ప్రయివేట్ ఉద్యోగం సాధించడానికి పోలీసుల తరపున సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ ప్రాంత పిల్లలు బయటికి వెళ్లి మంచి ఉద్యోగంతో ఎదగాలన్నారు. పోటీ పరీక్షలకు ప్రిపేర్ కావడానికి సాయం చేస్తామని తెలిపారు. ఏదైన సమస్య ఉంటే పోలీస్ అధికారుల దృష్టికి తీసుకొస్తే ప్రభుత్వ శాఖల వారితో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. అనంతరం గ్రామంలోని 300 మంది మహిళలకు చీరలను, యువకులకు వాలీబాల్ కిట్స్ అందజేశారు. స్కూల్‌కు వెళ్లే చిన్న పిల్లలకు షూస్, చెప్పులు లేకుండా ఉండడం గమనించిన సీపీ వారికి రెండు రోజుల్లో పంపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఏసిపి తిరుపతిరెడ్డి, లక్సెట్టిపేట సీఐ కృష్ణారెడ్డి, సర్పంచ్, హనుమంతరావు, ఎంపిటిసి కొంతం శంకరయ్య,, గ్రామ పటేల్‌లు, ప్రజాప్రతినిధులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## 5న చలో ఢిల్లీని విజయవంతం చేయాలి

నవతెలంగాణ - జైనూర్

5న నిర్వహించే చలో ఢిల్లీని విజయవంతం చేయాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి మధు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మార్కెట్ ఆవరణలో సీఐటీయూ జిల్లా నాయకులతో కలిసి పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ రాజధానిలో ఏప్రిల్ 5న నిర్వహించనున్న ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు. బీజేపీ ప్రభుత్వం కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం 8ఏండ్లుగా దేశంలో అమలు చేస్తున్న కార్పొరేట్, మతోన్మాద అనుకూల, కార్మిక వ్యతిరేక విధానాలను తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వ కార్పొరేట్ స్థాయి అనుకూల విధానాల వల్ల కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు తీవ్రంగా దెబ్బతింటున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం తీరుపై నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముంజం శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శి రాజేందర్, గ్రామ పంచాయతీ యూనియన్ జిల్లా కార్యదర్శి శ్రీకాంత్, జిల్లా నాయకులు కృష్ణమాచారి, వేముల అర్చన పాల్గొన్నారు.

## మళ్లీ బీఆర్ఎస్‌దే అధికారం

- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే కోనేరు కోనప్ప



నవతెలంగాణ - వాంకిడి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలతో మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆత్మీయ సమ్మేళన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే వెన్నెముక లాంటి వారని, గ్రామాలు అభివృద్ధి చెందాలంటే మళ్లీ బీఆర్ఎస్ అధికారం చేపట్టాలన్నారు. దీనికోసం ప్రతి ఒక్కరు కృషి చేసి గ్రామాల్లో స్థానిక పార్టీ నాయకులు ప్రచారం చేయాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. జెడ్పీ చైర్‌పర్సన్ కోవ లక్ష్మి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి నిరుపేద ప్రజలకు కళ్యాణలక్ష్మి, షాదీముభారక్ లాంటి పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే ఆత్రం సక్కు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులు చూడలేకనే విపక్షాలు విమర్శలు చేస్తున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల కోసం కంటి వెలుగు, కేసీఆర్ కిట్టు, పింఛన్‌లతో పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ విమలాబాయి, జెడ్పీటీసీ అజయ్‌కుమార్, ఆసిఫాబాద్ ఎంపీటీసీ ఫోరం అధ్యక్షుడు అరిగెల నాగేశ్వర్‌రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవరావు, సింగిల్‌విండో చైర్మన్ పెంటు, వైస్ ఎంపీపీ రాజ్‌కుమార్, మండలంలోని ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## చిరు ధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం



నవతెలంగాణ-కెరమెరి

చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని ఐసిడిఎస్ సిడిపిఓ రెబకా అన్నారు. శుక్రవారం మండలంలోని గోయగాం గ్రామంలో అంగన్వాడీ టీచర్లకు పోషణ పక్వడా కార్యక్రమంలో భాగంగా మోడీ, గోయాగం క్లస్టర్ అంగన్వాడీ టీచర్లకు చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. గర్భిణులు, బాలింతలకు చిరుధాన్యాలతో తయారు చేసిన ఆహారం ఎంతో బలవర్ధకమైనదని పేర్కొన్నారు. అనంతరం గర్భిణులకు సీమంతం నిర్వహించారు. పిల్లలకు అక్షరాభ్యాసం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లత, సూపర్‌వైజర్ లత, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

**భీమారం :** చిరుధాన్యాలతోనే సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చని ఐసిడిఎస్ సూపర్వైజర్ రజిత తెలిపారు. పోషణ పక్షోత్సవాల్లో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. చిన్నారుల శారీరక ఎదుగుదలకు అన్ని రకాల పోషకాలు వీటిలో సమృద్ధిగా అందుతాయని తెలిపారు. పాలిచ్చే తల్లులు తీసుకునే ఆహారంలో చిరుధాన్యాలను చేర్చుకోవడం ద్వారా బిడ్డకు పూర్తి స్థాయిలో పోషకాలు అంది పిల్లల్లో రోగనిరోధక శక్తి అధికంగా ఏర్పడుతుందని తెలిపారు. అనంతరం పోషణ ప్రతిజ్ఞ, యోగాపై అవగాహన కల్పించారు. కార్యక్రమలో పాఠశాల ఉపాధ్యాయులు, మండల సెక్టార్ అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ బిల్లు వెంటనే తీసుకురావాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

కేంద్ర ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీ మేరకు వెంటనే ఎస్సీ వర్గీకరణ బిల్లు తీసుకురావాలని మహాజన సోషలిస్ట్ పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడు రేగుంట కేశవ్ డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు తీసుకురావాలని డిమాండ్‌తో కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి కలెక్టర్ హేమంత్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం గతంలో తాము అధికారంలోకి వస్తే 100 రోజుల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు తీసుకువస్తామని హామీ ఇచ్చిందన్నారు. 9 సంవత్సరాలు కావస్తున్నా కనీసం దాని గురించి పట్టించుకోకపోవడం దారుణమని తెలిపారు. అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం ప్రకారం తమకు కేటాయించిన 15 శాతం రిజర్వేషన్లు ఒకే వర్గానికి చెందిన వారు అనుభవిస్తున్నారని, దీంతో ఎస్సీ సామాజిక వర్గంలోని మిగతా వర్గాలు నష్టపోతున్నాయని పేర్కొన్నారు. వెంటనే బిల్లు తీసుకువచ్చి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రజిహైదర్, శ్రీనివాస్, కంబాల రమేష్, కొండ బ్రహ్మయ్య, రేగుంట మహేష్, పిట్టల సత్యనారాయణ, నిట్టూరి శ్రీశైలం, నాగరాజు, ప్రభాకర్, పోశం, రేగుంట సాగర్, అశోక్, వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు బన్నమూర్తి, ఉపాధ్యక్షులు తిరుసుల్ల సాయి, రాజేష్ పాల్గొన్నారు.

## యోగాతో మానసిక ప్రశాంతత

నవతెలంగాణ - కౌటాల

యోగా చేయడం వల్ల మానసిక ప్రశాంతత కలుగుతుందని ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారిని షెకీరాబేగం అన్నారు. శుక్రవారం మండలంలోని గుండాయిపేట్ అంగన్‌వాడీ సెంటర్ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా యోగా కార్యక్రమం నిర్వహించారు. యోగా చేయడం వల్ల పిల్లలకు, పెద్దలకు శారీరక మానసిక వికాసం, ప్రశాంతత కలుగుతుందన్నారు. యోగాతో దీర్ఘకాలిక వ్యాధులు సైతం నయమవుతాయన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గావుడె హన్మంతు, అంగన్‌వాడీ టీచర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

www.navatelangana.com
నవతెలంగాణ
ఆదిలాబాద్, నిర్మల్
2
శనివారం 01 ఏప్రిల్ 2023

## బాసర ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయించండి

**నవతెలంగాణ-బాసర**

బాసర ఆలయ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రసాదం స్కీం కింద రూ.50 కోట్లు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం హైదరాబాద్‌లోని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి జి కిషన్‌రెడ్డి నివాసంలో ఆలయ అధికారులు వినతిపత్రం అందజేశారు. బాసర ఆలయంలో చేపడుతున్న అభివృద్ధి పనులకు గూర్చి వివరించారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ విజయరామారావు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని శాలువాతో సత్కరించి, అమ్మవారి ప్రసాదాలను అందజేయాగ ఆలయ అర్చకులు ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆలయ అధికారులకు అర్చకులకు హామీ ఇచ్చారు. వీరి వెంట ఆలయ వ్యవస్థాపక సభ్యుడు శరత్ పాటక్, ఆలయ ప్రధాన అర్చకులు సంజీవ్ పూజారి, ఆలయ ఏఈఓ సుదర్శన్ గౌడ్ ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌ను కలిసిన టీఏజీఎస్ నాయకులు

**నవతెలంగాణ-ఇంద్రవెల్లి**



ఇటీవల తహసీల్దారుగా పదవీ బాధ్యతలు చేపట్టిన గంగాధర్‌కు తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం అధ్యక్షుడు, మండల కార్యదర్శులు కృష్ణ, ఉయిక విష్ణులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఆదివాసుల సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే సత్వరమే పరిష్కరించుటకు తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. తహసీల్దార్‌ను కలిసిన వారిలో యశ్వంత్, నాగోరావ్ ఉన్నారు.

## కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

- హాస్టల్ ప్రిన్సిపాల్‌పై కలెక్టర్ వరుణ్‌రెడ్డి ఆగ్రహం



**నవతెలంగాణ-ముధోల్**

జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి శుక్రవారం మండలంలో ప్రభుత్వ గిరిజన బాలికల పాఠశాల వసతిగృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు పదో తరగతిలో ఉత్తమ మార్కులు సాధించాలని సూచించారు. అనంతరం స్టోర్ రూమ్‌ను పరిశీలించి, అక్కడ పరిశుభ్రత లేకపోవడంతో అసహనం వ్యక్తం చేశారు. బియ్యం నిల్వల్లో తేడాలు ఉన్నట్టు గుర్తించారు. ఇకనైనా పనితీరు మార్చుకోవాలని ప్రిన్సిపల్‌ను హెచ్చరించారు. ముధోల్ శివారులో రైతు సాగు చేసిన ఆయిల్ పామ్‌ను పరిశీలించారు. ఆనంతరం ప్రభుత్వం ఆస్పత్రి భవన నిర్మాణం పనులను పరిశీలించి, వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈఏడాదిలో భవన నిర్మాణాన్ని పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని వైద్య ఆరోగ్య శాఖ ఏఈఈ శ్రీకాంత్‌ను ఆదేశించారు. అనంతరం ప్రభుత్వ సామాజిక ఆస్పత్రిని తనిఖీ చేసి పలు వివరాలను ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయనంద్‌ను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ తుకారాం, ఎంపీడీఓ సురేష్ బాబు, ఆర్ఐ అభిమాన్యు, మండల సర్వేయర్ విలాస్ ఉన్నారు.

## రైలు కింద పడి వృద్ధుడి ఆత్మహత్య

**నవతెలంగాణ-తలమడుగు**

రైలు కింద పడి వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్ సమీపంలో గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తి రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నట్టు, రైల్వే హెడ్ కానిస్టేబుల్ భోజన్న తెలిపారు. లేత నీలి రంగు ప్యాంటు, తెల్ల షర్టు వేసుకుని కాళ్లకు స్లీపర్స్‌లను ధరించి ఉన్నట్టు తెలిపారు. మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం రిమ్స్‌కు తరలించారు. ఆచూకి తెలిసిన వారు. 9440700032 నెంబరుకు సంప్రదించాలని తెలిపారు.

## కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



**నవతెలంగాణ-బేల**

తెలంగాణలోని ప్రతి ఆడబిడ్డ కుటుంబం హక్కుగా పొందే సంక్షేమ పథకాలను సీఎం కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాత్రమే కల్పిస్తుందని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. శుక్రవారం మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే జోగు రామన్న ముఖ్యఅతిథిగా హజరై 36 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మీ చెక్కులను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆడబిడ్డ పెండ్లికి రూ.1లక్ష 116ల చెక్కును పొందడం ఆడబిడ్డ హక్కు అని ఎమ్మెల్యే గుర్తు చేశారు. బీజేపీ కేంద్ర ప్రభుత్వం పేదలపై భారం మోపుతుంటే, అదే పేదలకు కేసీఆర్ సంక్షేమ పథకాలు అమలు చేసి అండగా నిలుస్తున్నారని అన్నారు. కేంద్రం ప్రభుత్వం పేదలపై గ్యాస్, నిత్యావసరాలతో పాటు డీజిల్ రేట్లు పెంచిందని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజల అవసరాలను గుర్తించి, గ్రామాలలో మౌలిక వసతులతో పాటు సంక్షేమ పథకాలను అందించిందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజా ఆరోగ్య సంరక్షణకు పెద్దపీట వేస్తోందని అన్నారు. అమ్మ ఒడి నుండి వృద్ధులకు పెన్షన్, వసతులు కల్పిస్తోందని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని మరచి ప్రజాస్వామ్య పాలనలో అల్లర్లు సృష్టిస్తు పబ్బం గడుపుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మెన్ అడ్డి బోజారెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మెన్ రావుత్ మనోహర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ప్రమోద్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గంబీర్ ఠాక్రె, నాయకులు సతీష్ పవార్, దేవన్న, మస్కే తేజరావు, ఠాక్రె మంగేష్, బేదొడ్కర్ జితేందర్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## కేస్లాపూర్‌లో పోషణ్ పక్వాడ



**నవతెలంగాణ-ఇంద్రవెల్లి**

మండలంలోని కేస్లాపూర్ అంగన్‌వాడీ సెక్టార్‌లో శుక్రవారం పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్వయం సహాయక సంఘాల మహిళలు, అంగన్‌వాడీ పిల్లలకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. గర్భిణిలు పాలు, పండ్లు, చిరుధాన్యాలతో కూడిన ఆహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రుపావత్ అనిత సూచించారు. పోషకాహారం తీసుకోవడంతో పుట్టబోయే శిశువు ఎంతో ఆరోగ్యంగా ఉంటుందని పేర్కొన్నారు. ఆకు కూరలు తీసుకోవడంతో రక్త హీనతను నిరోధించడానికి సహాయపడుతుందని అన్నారు. గుడ్లు, చిరుధాన్యాలతో కూడిన వంటకాలను గర్భిణీలకు, బాలింతలు, పిల్లలకు అందజేశారు. అనంతరం ప్రతినిత్యం యోగాసనం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్ కమల, పిల్లలు పాల్గొన్నారు.

# ఆమోదమా.. తిరస్కరించారా..?

- సంతకం చేయలేదని చెబుతున్న కౌన్సిలర్లు
- సమావేశానికి హాజరయ్యారని తెలిపిన చైర్మెన్
- ఖానాపూర్ వార్షిక బడ్జెట్‌పై గందరగోళం



**నవతెలంగాణ-ఖానాపూర్‌టౌన్**

ఖానాపూర్ పురపాలక సంఘం 2023-24 సంవత్సరపు ముసాయిదా అంచనా బడ్జెట్‌కు సంబంధించి శుక్రవారం సమావేశం జరిగింది. మున్సిపల్ చైర్మెన్ అంకం రాజేందర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి వైస్ చైర్మెన్ అబ్దుల్ ఖలీల్, ఫ్లోర్ లీడర్ చిన్నం సత్యం, కౌన్సిలర్లు కావలి సంతోష్, కారింగుల సంకీర్తన, జన్నారపు విజయలక్ష్మి, నాయిని శ్రవంతి, పరిమి లత, కిషోర్ నాయక్, ఫౌజియా, తొంటి శ్రీనివాస్ హాజరు పట్టికలో సంతకాలు చేశారు.

**బడ్జెట్‌కు ఆమోదం తెలుపలేదు..!**

తాము సమావేశానికి హాజరైనాము తప్పితే వార్షిక బడ్జెట్‌కు ఆమోదం తెలపలేదని మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చిన్నం సత్యం, వైస్ చైర్మెన్ ఖలీల్ చెప్పారు. కాంగ్రెస్, బీజేపీ సభ్యులతో పాటు బీఆర్ఎస్ సభ్యులమంతా కలిసి బడ్జెట్ సమావేశాన్ని బహిష్కరించినట్లు విలేకరులకు చెప్పారు. గత మూడేండ్లనుంచి మున్సిపాలిటీ ఆదాయ వ్యయాల వివరాలను చెప్పకుండా కమీషనర్, చైర్మెన్ నిధులను దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. తైబజార్ నిర్వాహణ, సెంట్రల్ లైటింగ్, మిషన్ భగీరథ, నూతన గృహనిర్మాణాల అనుమతులు, తదితర వాటికి సంబంధించి అవినీతి బయట పడుతుందనే లెక్కలను చూపించకుండా తప్పించుకుంటున్నారని పేర్కొన్నారు. నెల రోజుల నుంచి గత బడ్జెట్ లెక్కలు చూపించాలని అడిగినా కమీషనర్ చెప్పలేదని, ఈక్రమంలో తామంతా కలిసి పలుమార్లు బడ్జెట్ సమావేశాన్ని బహిష్కరించినట్లు తెలిపారు. అయినా కమీషనర్, చైర్మెన్ వ్యవహారంలో ఏమాత్రం మార్పు రాలేదన్నారు. బడ్జెట్ సమావేశం ఉందని తమ ఇండ్ల గోడలకు సదరు ప్రతులను అంటించడం ఏమేరకు సమంజసమని ప్రశ్నించారు.

**ఎమ్మెల్యే చర్యలు తీసుకోవాలి**

మున్సిపాలిటీలో జరుగుతున్న అవినీతి పనులపై ఎమ్మెల్యే రేఖానాయక్ చర్యలు తీసుకొని ప్రజలకు మేలు జరిగేలా చూడాలని పాలక సభ్యులు కోరారు. పెంబి మండలంలో ఎంపీఓగా పనిచేస్తున్న అధికారికి మున్సిపల్ కమీషనర్‌గా అదనపు బాధ్యతలను అప్పగించడం సరికాదన్నారు. కమీషనర్‌ను తొలగించి ఆయన స్థానంలో బాధ్యతగా పనిచేసే మరోకరిని నియమించాలని కోరారు.

**అందరి ఆమోదంతోనే పనులు చేశాం: చైర్మెన్ అంకం రాజేందర్**

మూడేండ్ల నుంచి పట్టణంలో చేసిన ప్రతి పని సభ్యుల ఆమోదంతోనే చేశామని మున్సిపల్ చైర్మెన్ అంకం రాజేందర్ తెలిపారు. బడ్జెట్ సమావేశం అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడారు. నాలుగుసార్లు బడ్జెట్ సమావేశానికి సభ్యులు హాజరు కాక వాయిదా పడ్డ విషయాన్ని గుర్తుచేశారు. ఈ క్రమంలోనే కలెక్టర్ ఆదేశాలమేరకు సదరు సభ్యుల ఇంటి గోడలకు అజెండా అంశాల ప్రతులను అతికించినట్లు చెప్పారు. అందరం కలిసి పనిచేస్తేనే పట్టణంలో అభివృద్ధి జరుగుతుందని అన్నారు. అసత్యపు ఆరోపణలు చేయడం ఎవరికీ మంచిది కాదన్నారు.పాలక వర్గం కొలవుదీరిన మూండేండ్లలో ఇది మూడవ వార్షిక బడ్జెట్ కాగా, గడిచిన రెండు బడ్జెట్ సమావేశాలు సభ్యుల ఆమోదంతోనే జరిగిన విషయాన్ని గుర్తుచేశారు. కొత్తగా ఇప్పుడు లెక్కలు చూపిండం లేదని అనటంలో అర్థంలేదన్నారు. ప్రతీ ఏడాది వార్షిక బడ్జెట్ కు సంబంధించిన వివరాలు కార్యాలయంలో ఉంటాయని ఆయన వివరించారు.

**ఈ ఏడాది వార్షిక బడ్జెట్...**

ఈ ఏడాది (2023-24) సంబంధించి ప్రభుత్వం నుంచి రూ: 7. 32కోట్లు నిధులు, జనరల్ ఫండ్ ద్వారా రూ: 3.6 కోట్లు సమకూరనున్నట్లు అంచనాలు రూపొందించారు. అవుట్ సోర్సింగ్ సిబ్బంది జీతాలకు కోటి 30లక్షలు, షానిటేషన్, వాటర్ సప్లై రూ:30.25 లక్షలు, విద్యుత్ చార్జీలు రూ: 10 లక్షలు, హరితహారం రూ: 30. 84 లక్షలు, అదనపు ఖర్చులు రూ: 26.40 లక్షలు, పట్టణాభివద్ధికి రూ:5. 96 కోట్లు గా అంచనాలు చేసినట్లు కమీష్నర్ రత్నాకర్ రావు తెలిపారు.



# కళాకారుల సేవలు అభినందనీయం

**నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్**



కళా రంగానికి విశిష్ట సేవలందిస్తున్న కళాకారుల సేవలు అభినందనీయమని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పీఎస్ అన్నారు. శుక్రవారం రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమ భవనంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కింగ్స్ అండ్ కాటన్ సిటీ ఆర్ట్ ఎగ్జిబిషన్‌ను కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అన్నారపు నరేందర్ గీసిన చిత్రపటాలను తిలకించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ దేశవిదేశాల్లో మన జిల్లా వాసి కీర్తి ప్రతిష్టలను ఇనుమడింపజేస్తూ సుమారు 2 వేల పేంటింగ్‌లను వేయడం అభినందనీయమని అన్నారు. ఒక ఆలోచనతో చిత్రాన్ని గీసి మరిన్ని మెరుగులు దిద్దుతూ పెద్ద ఎత్తున మన సంస్కృతి సంప్రదాయాలు, ప్రేమానురాగాలు, జీవితాలు, విభిన్న సన్నివేశాలకు అనుగుణంగా చిత్రాలు వేయడం హర్షణీయమని అన్నారు. ఇదే తరహాలో జిల్లాకు మంచి పేరు సాధించడానికి మరిన్ని ప్రదర్శనలు ఏర్పాటు చేసి ప్రదర్శించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ప్రముఖ పారిశ్రామిక వేత్త బజరంగ్ అగర్వాల్ మాట్లాడుతూ ఆదిలాబాద్ పట్టణంలో వివిధ రకాల బొమ్మలు తయారుచేస్తూ రవీంద్రశర్మ కళాశ్రమం స్థాపించారని, వివిధ ఆకృతులలో చిత్రాలను గీసి సందర్శకుల మన్ననలు పొందారని అన్నారు. ఆదిలాబాద్ దూరదర్శన్ కేంద్రం మాజీ ప్రోగామ్ అధికారి సుమనస్పతి మాట్లాడుతూ అనేక కోణాల నుండి గీసిన చిత్రాలు, స్థానిక సంస్కృతి, సంప్రదాయాలు, సన్నివేశాలకు సంబంధించిన చిత్రాలను మన జిల్లా వ్యక్తి కళాకారుడు నరేందర్‌ను అభినందించాలని అన్నారు. అనంతరం నరేందర్‌ను శాలువా, మెమొంటోలతో కలెక్టర్, నిర్వాహకులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు లక్ష్మారెడ్డి, లయన్ క్లబ్ అధ్యక్షులు ప్రకాష్, డైరీ అభివృద్ధి ఉపసంచాలకులు మధుసూదన్, లయన్స్ క్లబ్ సభ్యులు, సందర్శకులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



**నవతెలంగాణ-కుభీర్**

బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పార్టీ కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని ముధోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బాలాజీ జిన్నింగ్ మిల్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనానికి ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాట్లాడుతూ ముందుగా పార్టీ అధ్యక్షుడు బీఆర్ఎస్ పార్టీ సందేశాన్ని కార్యకర్తలకు చదివి వినిపించారు. బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనాలు నాయకుల, కార్యకర్తల మధ్య ఆత్మీయ అనుబంధాన్ని బలోపేతం చేస్తున్నాయని అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని అన్నారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు జాతీయస్థాయిలో ప్రాధాన్యత సంతరించుకున్నాయని అన్నారు. రైతులకు రైతు బంధు, రైతు భీమా, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, ఇండ్లు లేని పేద వారికి రూ.3లక్షలతో నిర్మించేందుకు నియోజకవర్గంలో మొత్తం 3వేల ఇండ్లు మంజూరు కావడంతో అన్ని మండలాలకు అందించేందుకు కృషి చేస్తామని అన్నారు. దీంతో పాటు వివిధ రకాల పథకాలను అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని అన్నారు. మహారాష్ట్రలో కేవలం రూ.600 పెన్షన్ ఇస్తే ఇక్కడ మాత్రం రూ.2016 అందించిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనని గుర్తు చేశారు. కార్యకర్తలు, నాయకులు అభివృద్ధి, సంక్షేమ పథకాలను గ్రామంలో ఉన్న ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అన్నారు. పార్టీ కోసం పనిచేసే ప్రతి ఒక్కరిని పార్టీ గుర్తిస్తుందని అన్నారు. అనంతరం రంగ శివుని, హల్ద, సేవాదాస్ నగర్ సెరిపెల్లి నెంబర్ 3 పల్సి తండా గ్రామాల నుంచి అధిక మొత్తంలో బీఆర్ఎస్ పార్టీలో చేరి వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎన్నిల అనిల్, పీఏసీఎస్ రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ రేకుల గంగాచరణ్ వైస్ ఎంపీపీ మోహియోద్దీన్, బీఆర్ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తూము రాజేశ్వర్, మాజీ జెడ్పీటీసీ శంకర్ చవాన్, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు పుప్పల పీరాజీ, యువజన సంఘం అధ్యక్షుడు రాజు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ సంతోష్ డిగంబర్ పటేల్ మండల ఎస్సీ, బీసీ మైనార్టీ అధ్యక్షులు 25 గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రకృతితో స్నేహం ఎంతో రమణీయం

**నవతెలంగాణ-దిలావర్‌పూర్**

ప్రకృతితో స్నేహం, పక్షులకు సహకారంపై అవగాహన సదస్సులో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలోని కేజీబీవి పాఠశాలలో విద్యార్థులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్తలు జక్కుల వెంకటేష్, షేరె రమణ మాట్లాడుతూ ప్రకృతితో స్నేహం ఎంతో రమణీయంగా ఉంటుందని అన్నారు. మానవ జీవన విధానం పూర్తిగా ప్రకృతిపైన ఆధారపడి ఉందని అన్నారు. భారతీయులు ప్రకృతిని ఆరాధిస్తారని, ప్రకృతి లేకపోతే మానవజాతికి మనుగడ లేదని అందుకే ప్రకృతి సంరక్షణ మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ నివారణకు తోడ్పడాలని, మొక్కలు నాటాలని సూచించారు. పక్షుల కోసం నీటి తొట్టెలు, పక్షుల ఆహార తొట్టెలు, పక్షుల గూళ్ళ ఏర్పాటు చేయాలని తెలిపారు. మన పూర్వీకులు ప్రకృతిని కాపాడేందుకు ఎన్నో ఏర్పాట్లు చేసేవారని, మనం కూడా ప్రకృతి సంరక్షణకు కృషి చేయాలని సూచించారు. శుభకార్యాలలో మొక్కలు, నీటి తొట్టెలు, పక్షుల ఆహార తొట్టెలు, మంచి పుస్తకం లాంటివి బహుమతులుగా అందించి ప్రకృతి, పక్షుల సంరక్షణకు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో నీటి తొట్టెలు, బర్డ్ ఫీడర్లు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ అపర్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ భవన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి



**నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్**

అంబేద్కర్ భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పీఎస్ అన్నారు. శుక్రవారం స్థానిక జెడ్పీ క్వార్టర్స్ సమీపంలో రెండు కోట్ల నిధులతో నిర్మిస్తున్న అంబేద్కర్ భవన నిర్మాణాన్ని కలెక్టర్ పరిశీలించారు. మొదట భవన నిర్మాణానికి సంబంధించిన వివరాలను పంచాయతీ రాజ్ ఈఈ మహావీర్‌ను అడిగి తెలుసుకున్నారు. భవన నిర్మాణ పనులను వెంటనే పూర్తిచేసి వినియోగంలోకి తీసుకురావాలని అన్నారు. ఈ పరిశీలినలో జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారిణి సునీతకుమారి, పంచాయతీ రాజ్ ఏఈ హరీష్ పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన



**నవతెలంగాణ-కడెం**

సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. శుక్రవారం పోలీసుల ఆధ్వర్యంలో పట్టణ ప్రజలకు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ఫోన్లకు వచ్చే గుర్తు తెలియని మెసేజ్‌లపై క్లిక్ చేయవద్దని అలాగే ఇతర గుర్తు తెలియని వ్యక్తులు కాల్ చేసి తమ వ్యక్తిగత వివరాలు బ్యాంకు కార్డు డీటెయిల్స్ ఓటీపీలు అడిగితే ఎవరికి తెలుపవద్దని సూచించారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ కీర్తన్ పోలీసులు నరేష్, సాయి, రవి పాల్గొన్నారు.

## వారసంత వేలం.రూ.12.55లక్షలు



**నవతెలంగాణ-ఇంద్రవెల్లి**

మేజర్ జీపీ ఇంద్రవెల్లి వార సంత వేలం శుక్రవారం సర్పంచ్ కోరెంగ గాంధారి అధ్యక్షతన నిర్వహించగా, వార సంత వేలాన్ని రూ.12 లక్షలు 55 వేలకు చాకతి మాణిక్ అనే వ్యక్తి దక్కించుకున్నాడు. అదేవిధంగా డైలీ మార్కెట్ రూ.3 లక్షల 63 వేలకు చవాన్ విజయ్ వేలం పాడారు. ఇదిలా ఉండగా పంచాయతీ ఆధీనంలో ఉన్న మినరల్ వాటర్ ప్లాంటుకు వేలం వేయగా తగిన ధర రాక పోవడంతో కొత్త వారికి అవకాశం దక్కలేదు. దీంతో పాటు పంచాయతీ పరిధిలో ఉన్న వ్యాపార, వాణిజ్య సముదాయ కాంప్లెక్స్ గదులు సైతం వేలంలో ఎవరు ముందుకు రాలేదని ఈఓ తెలిపారు. దీంతో ఎన్నో ఏండ్లుగా ఈ వాణిజ్య గదులు తక్కువ ధరలకు ఒకే వ్యక్తులకు అద్దెలకు ఇవ్వడం ఎంతవరకు సమంజసమని పలువురు చర్చించుకుంటున్నారు. ఈ వేలం ఎంపీఓ సంతోష్, ఉపసర్పంచ్ టేహరే గణేష్ సమక్షంలో నిర్వహించారు.

## ఆర్జీయూకేటీలో పనులపై సమీక్షా సమావేశం



**నవతెలంగాణ-బాసర**

ఆర్జీయూకేటి యూనివర్సిటీలో చేపడుతున్న పనులపై శుక్రవారం కాన్ఫరెన్స్ హాల్‌లో ఆయా శాఖల అధికారులతో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ వెంకటరమణ అధ్యక్షతన జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. యూనివర్సిటీలో విద్యార్థుల సంక్షేమంపై తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ప్రధానంగా తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్, హరితహారం నిర్వహణపై జిల్లాలోని ఆయా శాఖల అధికారులతో యూనివర్సిటీ అధికారులు సమన్వయం చేసుకొని విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి చేతుల మీదుగా వీసీ ప్రొఫెసర్ వెంకటరమణ, డైరెక్టర్ సతీష్ కుమార్ క్యాంపస్ హెల్త్ సెంటర్‌లో మార్క్ సాఫ్ట్‌వేర్‌ను ప్రారంభించారు. మార్క్ సాఫ్ట్‌వేర్ ద్వారా హెల్త్ కార్డ్ ఉపయోగించి, విద్యార్థులు తొందరగా వైద్యం పొందేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. యూనివర్సిటీ అధికారులు తెలిపారు.యూనివర్సిటీలో విద్యార్థుల తల్లిదండ్రులు కోసం పేరెంట్ గెస్ట్ హౌస్ ఏర్పాటు చేయనున్నట్లు వీసీ వెంకటరమణ తెలిపారు. సమావేశంలో జిల్లాలోని ఆయా శాఖల అధికారులు యూనివర్సిటీలోని వివిధ విభాగాలకు చెందిన ఫ్యాకల్టీ పీఆర్వో విజయ్ కుమార్ పాల్గొన్నారు.

## ఆలయాభివృద్ధి పనులకు భూమిపూజ

**నవతెలంగాణ-లక్ష్మణచాంద**

మండలంలోని కనకాపూర్ గ్రామంలో దుర్గామాత ఆలయ పరిసరాలలో రూ.16 లక్షల 50 వేలతో చేపట్టనున్న సీసీ ఫోర్లింగ్, ఇతర అభివృద్ధి పనులకు శుక్రవారం డీసీసీబీ వైస్ చైర్మెన్ ఎర్ర రఘునందన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కల్పన రామ్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ సుక్కు రాజవ్వ ముత్తన్నలు భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మెన్ రాజు, మాజీ సర్పంచ్ మేకల రాజేందర్ యాదవ్, ఎండోమేంట్ ఏఈ వేణుగోపాల కృష్ణ వీడీసీ సభ్యులు రాములు, జనార్దన్, భీమేష్, వార్డు సభ్యులు, లండేరి శంకర్, మట్టేరి రాజ్‌కుమార్, దుర్గామాత ఉత్సవ కమిటి సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
శనివారం 01 ఏప్రిల్ 2023


## పదవీ విరమణ ఉద్యోగులకు సన్మానం

నవతెలంగాణ- కాసిపేట



మందమర్రి ఏరియాలోని కాసిపేట గనిపై పదవీ విరమణ పొందిన ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. పదవీ విరమణ పొందిన సీనియర్ మైనింగ్ సర్దార్ బియ్యాల వెంకటస్వామి, సపోర్ట్ మెన్ బొంగోని శంకర్‌ను శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాసిపేట గ్రూప్స్ ఏజెంట్ కుర్మ రాజేందర్, మేనేజర్ అల్లావుద్దీన్, టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్, ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య. వొడాల రాజన్న, చిప్ప నర్సయ్య, బైరి శంకర్, సంక్షేమాధికారి గౌస్, రక్షణాధికారి సునీల్ కుమార్, ఇంజనీర్ బాబు, ఉద్యోగులు, నాయకులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారం తప్పనిసరి తీసుకోవాలి

నవతెలంగాణ-జన్నారం

గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు సమతుల్యమైన పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కవిత, ఇందన్‌పల్లి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. రాజు అన్నారు. శుక్రవారం పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఇందనపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో కిశోర బాలికలకు, గర్భిణులకు చిరుధాన్యాలపై సమతుల్యమైన ఆహారంపై అవగాహన కల్పించారు. బాలింతలు చిరుధాన్యాలు తీసుకోవడం వల్ల రక్తహీనతకు గురికాకుండా ఉంటారన్నారు. పౌష్టికమైన ఆహారం తీసుకున్నట్లయితే పిల్లల్లో ఎదుగుదల మానసిక, రోగ నిరోధకశక్తి పెరుగుతుందన్నారు. ఈ పోషణ పక్వాడ కార్యక్రమం మార్చి 20 నుంచి ఏప్రిల్ 3 వరకు అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యం




నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా జాబ్‌మేళా ఏర్పాటు చేసినట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి రవికృష్ణ తెలిపారు. జిల్లా కేంద్రంలోని మాతృశ్రీ డిగ్రీ కళాశాలలో ఉపాధి కల్పన శాఖ ఆధ్వర్యంలో ఫ్లిప్ కార్ట్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన జాబ్ మేళాకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని నిరుద్యోగులకు అవకాశం కల్పించే ఉద్దేశంతోనే జాబ్ మేళా ఏర్పాటు చేశామన్నారు. ఫ్లిప్ కార్ట్‌లో తమకు కావాల్సిన 60 ఖాళీల కోసం జాబ్ మేళా నిర్వహించడం జరిగిందన్నారు. జాబ్ మేళాలో 71 మందికి ప్రాథమికంగా ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు తెలిపారు. 69 మందిని ప్రాథమికంగా ఎంపిక చేశామన్నారు. జిల్లాలో ఉద్యోగాలపై అవగాహన తక్కువగా ఉందని, దీంతో అనేక మంది నిరుద్యోగ యువత సరైన పని లేక ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో జాబ్ మేళా ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో ఇలాంటివి ఏర్పాటు చేసినప్పుడు యువత ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రసాద్, ఉపాధి కల్పన శాఖ సిబ్బంది భాను, వెంకటరమణ, ఫ్లిప్ కార్ట్ ప్రతినిధులు శంకర్‌సింగ్, ప్రవీణ్, సందీప్, మహాత్మా గాంధీ నేషనల్ ఫెలో రాహుల్ కుమార్, బైజుస్ ఫెలో అభిలాష్ పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి



నవతెలంగాణ-జైపూర్

తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ద్వారా పొందిన పదవులను కార్మికుల సమస్యల పరిష్కారం కోసం మరింత బాధ్యతగా పని చేస్తామని టీబీజీకేఎస్ నాయకులు, ఇందారం భూగర్భ గని పిట్ కార్యదర్శి రత్నాకర్‌రెడ్డి అన్నారు. గౌరవ అధ్యక్షురాలు కల్లకుంట్ల కవిత ఆదేశాల మేరకు అధ్యక్షులు వెంకట్రావ్, జనరల్ సెక్రటరీ రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లయ్య ద్వారా శుక్రవారం నియామక పత్రాలు అందుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షులు కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి, కేంద్ర ఉపాధ్యక్షులు డికొండ అన్నయ్య, మంద మల్లారెడ్డిలతో కలిసి ఇందారం ఓపెన్‌కాస్ట్ గని ప్రాజెక్టు ఆఫీసర్ శ్రీనివాస్, ఐకే-1ఏ మేనేజర్ రవి కుమార్, నాగన్నకు ముందస్తు సమాచారం కోసం నియామక పత్రాలు అందజేసినట్లు తెలిపారు. శ్రీరాంపూర్ ఏరియా ఇందారం-1ఏ, ఉపరితల గని పరిధిలో ఖాళీగా ఉన్న పదవుల్లో చేపట్టిన నియామకాల్లో టీబీజీకేఎస్ తమకు అవకాశం కల్పించడం సంతోషకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ ఏరియా చర్చల ప్రతినిదులు పెట్టం లక్ష్మన్, కాశీరావు, వెంగల కుమారస్వామి, నాయకులు జగదీశ్వర్ రెడ్డి, అన్వేష్ రెడ్డి, ఐకే-1ఏ మైన్ పిట్ సెక్రటరీ గడ్డం మల్లయ్య పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు పంపిణీ




నవతెలంగాణ - వాంకిడి

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు శుక్రవారం బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సుచిత్ ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పదో తరగతి వార్షిక పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు, మండలానికి పేరు తీసుకురావాలని కోరారు. అలాగే చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**కాసిపేట :** మండలంలోని మల్కేపల్లి ఆశ్రమ పాఠశాల పదో తరగతి విద్యార్థులకు దళిత ఆదివాసీ సంఘం ఆధ్వర్యంలో పరీక్షా సామాగ్రితో పాటు అరిటి పండ్లను పంపిణీ చేశారు. లక్ష్యాలకు అనుగుణంగా చదువుకొని మంచి మార్కులు సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో దళిత ఆదివాసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి గొర్లపల్లి వెంకటేశ్, జిల్లా అధ్యక్షుడు గొర్లపల్లి దుర్గయ్య, ఇన్‌చార్జి హెచ్‌ఎం చంద్రమౌళి, ఉపాధ్యాయులు భీంరావు, రజిత, చిన్నమ్మ, సునీల్, హరీశ్ పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

నవతెలంగాణ-జన్నారం

రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే అజ్మీరా రేఖానాయక్ అన్నారు. బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి భరత్ కుమార్‌కు రైతుబంధు సమితి జిల్లా డైరెక్టర్‌గా నియామక పత్రాన్ని అందించారు. ఎంపీడీవో కార్యాలయ సమావేశం మందిరంలో జరిగిన ఈ కార్యక్రమం సందర్భంగా ఆమె మాట్లాడారు. రైతుల సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయాలని భరత్‌కుమార్‌కు ఎమ్మెల్యే సూచించారు. భరత్ కుమార్ మాట్లాడుతూ రైతుబంధు సమితి జిల్లా డైరెక్టర్‌గా నియమించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్‌పై అవగాహన

నవతెలంగాణ-రామకృష్ణాపూర్

ఆర్‌కెసిహెచ్‌పి గనిపై శుక్రవారం సేఫ్టీ మేనేజ్మెంట్ (ఎస్ఎంపి)పై సింప్టార్స్ ఇంఛార్జి విజయకుమార్ అవగాహన కల్పించారు. ఎస్ఎంపి విధానంతో కార్మికులకు రక్షణపై అవగాహన పెరిగి ప్రమాదాలు జరగకుండా నివారించే ప్రక్రియనే (ఎస్ఎంపి) సేఫ్టీ మేనేజ్‌మెంట్ ప్లాన్ అని తెలిపారు. సేఫ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ తెలిస్తే మన రక్షణ మనకేకాక మనపై ఆధారపడ్డ కుటుంబసభ్యుల రక్షణ కవచంలా కూడా నిలుస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్కే1ఏ ఎస్ఓఎం శ్రీధర్‌రావు, సిహెచ్‌పి డిజిఎం బాలాజీ భగవతి ఝా, డివైఎస్ఈ చంద్రమౌళి, అశోక్‌రెడ్డి, పిట్ సెక్రటరీలు శంకర్‌రావు , సంజీవ్, వర్క్‌మెన్ ఇన్స్‌పెక్టర్స్ గంగాధర్, కల్లెపల్లి శ్రీనివాస్, సేఫ్టీ టీం సభ్యులు జె శ్రీనివాస్, కోల మోహన్, దండె రమేష్, హరిరామకృష్ణ, వేణుగోపాల్ పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలివ్వాలి

- సీపీఐ(ఎం) మంచిర్యాల జిల్లా కార్యదర్శి సంకె రవి



నవతెలంగాణ-జైపూర్

ప్రభుత్వ పరంగా అర్హులందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు పంపిణీ చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సంకె రవి డిమాండ్ చేశారు. చెన్నూర్ మండల కార్యదర్శి బోడంకి చందు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అవుతున్నా ఇప్పటికి కటిక పేదరికం అనుభవిస్తున్న కుటుంబాలు అనేకమని పేర్కొన్నారు. ప్రభుత్వాలు మారినా పేదల బతుకులు మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పేద కుటుంబాల వారికి ఇండ్లు పంపిణీ చేయాలని కోరుతూ ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిదులకు ఎన్నోమార్లు వినతిపత్రాలు అందజేసినట్లు తెలిపారు. గ్రామ స్థాయి నుండి మొదలు జిల్లా స్థాయి అధికారులను కలిసినా పేదల కుటుంబాల్లో పురోగతి కన్పించకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. చెన్నూర్ పట్టణ, మండల పరిధిలో వందల ఎకరాల్లో ప్రభుత్వ భూములు ఉన్నప్పటికీ పేదలకు పంపిణీ చేయడంలో అధికారులు, ప్రజాప్రతినిదులు నిర్లక్ష్యం చేస్తున్నారని విమ్మర్శించారు. ఇండ్లు లేని పేద కుటుంబాలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు ఏ ఒక్కరికి ఇవ్వకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. అధికార పార్టీ నాయకులు, బడాబాబులు ప్రభుత్వ భూములను కబ్జా చేసి ప్లాంట్లుగా అమ్ముకుంటున్నా అధికారుల్లో చలనం లేకుండా పోయిందని విమర్శించారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు పేదల పట్ల సానుకూలంగా స్పందించి అర్హులైన వారందరికి ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో పార్టీ పట్టణ నాయకులు ఆవేజ్, నవీన్, చంద్రన్న, మణి, శ్రీనివాస్, ఎండీ రహీం ఖాన్, గిరెల్లి రాజేశ్, జిట్టవేణి లక్ష్మి, వైశాలి, వాసు, ఇండ్ల స్థలాల పోరాట కమిటి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలి

- ఆసిఫాబాద్ కలెక్టర్ బొర్కడే హేమంత్



నవతెలంగాణ-ఆసిఫాబాద్

ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుపైన వైద్య సేవలందించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బొర్కడే హేమంత్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి ఆసుపత్రిలోని వార్డులు, ప్రసూతి వార్డు, రిజిస్టర్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని, గర్భిణులు ఆసుపత్రులలోనే ప్రసవాలు చేసుకునే విధంగా ప్రజలలో అవగాహన కల్పించాలని తెలిపారు. ఫిబ్రవరి నెలలో 28, మార్చ్ నెలలో 21 ప్రసవాలు జరిగాయని, సంబంధిత అధికారులను ఆసుపత్రి అధికారులు సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. త్వరలో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రారంభం అవుతున్నందున జిల్లా ఆసుపత్రిలో 330 పడకలు ఏర్పాటు చేసి వార్డుల వారీగా అవసరమైన ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయాన్ని తనిఖీ చేసి కార్యాలయ గోదాములలో మందుల నిల్వలు ఉన్నందున వాటిని 2 రోజులలో జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు స్వామి, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ నాగార్జున చారి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

**పోడు పట్టాల పంపిణీకి సిద్ధంగా ఉండాలి**

గిరిజనుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన పోడు భూముల పట్టాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ప్రభుత్వ నిబంధనల మేరకు అర్హులను గుర్తించి పట్టాల పంపిణీకి సిద్ధంగా ఉండాలని కలెక్టర్ బొర్కడే హేమంత్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆర్డీఓ కార్యాలయంలో భద్రపరిచిన పోడు దరఖాస్తులను, ఎస్‌డిఎల్‌సి, డిఎల్‌సి కమిటీ ఆమోదించిన పోడు పట్టాల జాబితాను పరిశీలించారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పోడు పట్టాలను పంపిణీకి సిద్ధంగా ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి మణెమ్మ ఆర్‌డిఓ రాజేశ్వర్ పాల్గొన్నారు.

# రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలి

- డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం




నవతెలంగాణ-ఆసిఫాబాద్

రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని ఆసిఫాబాద్ ఎస్సై గంగన్న అన్నారు. పోరాట విప్లవ వీరుడు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ 92వ వర్ధంతి సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆస్పత్రి సూపరింటెండెంట్ స్వామి, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తీక్, కెవిపిస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం అమరులైన మహావీరులు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ అన్నారు. వారి వర్ధంతి సందర్భంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. జిల్లా గిరిజనులకు సరైన పౌష్టిక ఆహారం లేకపోవడం, బాలింతలలో రక్తహీనత, తలసేమియా బాధితులకు నెలనెల రక్తం అందించడం, ఆక్సిడెంట్ జరిగినప్పుడు రక్తం అందక మరణించే సంఘటనలు చాలా ఉన్నాయని తెలిపారు. అలాంటి పరిస్థితులలో రక్తం కోసం ప్రజలు పాట్లు పడుతున్నారన్నారు. అలాంటి పరిస్థితి రాకుండా రక్తదాన శిబిరాలను మరింతగా నిర్వహించాలని, యువత రక్తం ఇవ్వడానికి ముందుకు రావాలని కోరారు. రక్తదానం చేయడం ద్వారా మరో మనిషి ప్రాణాలు కాపాడిన విధంగానే దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌కు నివాళి అర్పించడమేనని అన్నారు. వారి స్ఫూర్తిగా తీసుకొని యువత స్వతంత్రం, ప్రజాస్వామ్యం, లౌకికత్వం కోసం పోరాడాలని పేర్కొన్నారు. మొత్తం 17 యూనిట్ల రక్తం సేకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సామాజిక సేవకులు మాడిశెట్టి ప్రశాంత్, కృపాల్, డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి దుర్గం రాజ్‌కుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మిసరి చిరంజీవి, డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి గెడం టికానంద్, జిల్లా ఉపాధ్యక్షులు దుర్గం నిఖిల్, చాపిడి పురుషోత్తం, మాలశ్రీ , కెవిపిస్ జిల్లా ఉపాధ్యక్షుడు బోరికార్ వినోద్, కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి తాళ్లపల్లి నితిన్, డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు చాడి తిరుపతి, నాయకులు గొగర్ల ఆకాష్ పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికీ బీఆర్ఎస్ ప్రభుత్వ పథకాలు



నవతెలంగాణ-జన్నారం

బీఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరుతున్నాయని ఎమ్మెల్యే రేఖానాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని కలమడుగు, చింతగూడ, ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో వేరువేరుగా కళ్యాణలక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నో ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టిందన్నారు. వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రజా సంక్షేమం కోసమే బీఆర్ఎస్ ప్రభుత్వం పాటుపడుతుందన్నారు. అన్ని గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణాలను చేపట్టి ప్రజలకు సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. ప్రజలు మరోసారి ఈ ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీపతి పద్మ బుచ్చన్న, వైస్ ఎంపీపీ సుతారి వినయ్ కుమార్, మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు గుర్రం రాజారామ్‌రెడ్డి, సులువ జనార్ధన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గోట్ల రాజేష్ యాదవ్, మండల కోఆప్షన్ సభ్యులు అలీ ఖాన్, ఎంపీటీసీల పురం జిల్లా అధ్యక్షులు మహ్మద్ రియాజుద్దీన్, తహసీల్దార్ ఇట్యాల కిషన్, జిల్లా నాయకులు సిటీమల భరత్ కుమార్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ముత్యం సతీష్ పాల్గొన్నారు.

## కుట్టు శిక్షణ తరగతులు ప్రారంభం

నవతెలంగాణ-జన్నారం

కార్మిక శాఖ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికుల కుటుంబంలోని మహిళలకు మహ్మదాబాద్ గ్రామంలో ఉచిత కుట్టు శిక్షణ తరగతులను శుక్రవారం కార్మిక శాఖ జిల్లా అధికారి రామ్మోహన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహ్మదాబాద్ చుట్టుపక్కల గ్రామాలకు చెందిన 25 మంది భవన నిర్మాణ కార్మిక కుటుంబాల మహిళలకు కుట్టు మిషన్లు ఇస్తూ ఉచితంగా 90 రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు ముల్కల ప్రభాకర్ కృషి వల్లే ఇది సాధ్యమైందన్నారు. ప్రతి ఒక్కరు ఈ శ్రమ్ కార్డును తీసుకోవాలన్నారు. అనంతరం జిల్లా లేబర్ అధికారికి ముల్కల ప్రభాకర్ శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఏడి రఘునాథ్, సీనియర్ డాటా ఎంట్రీ అధికారి ప్రమోద్, ట్రైనింగ్ అధికారి అమృత, గ్రామం మాజీ సర్పంచ్ రామటెంకి శంకర్, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు ముల్కల ప్రభాకర్, గుడెల్లి తిరుపతి, వివిధ గ్రామాలకు చెందిన భవన నిర్మాణ కార్మిక కుటుంబాల మహిళలు పాల్గొన్నారు.



## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-రామకృష్ణాపూర్

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగును వార్డు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ జంగం కళ, మున్సిపల్ కమిషనర్ వెంకటనారాయణ అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీలోని బీ-జోన్ వర్తక సంఘ గణేష్ మండపంలో 17వ వార్డు కౌన్సిలర్ రామిడి ఉమాదేవి, కుమార్, చైర్మన్ జంగం కళ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటి పరీక్ష చేసుకున్న వారికి వెంటనే కళ్లద్దాలు పంపిణీ చేస్తామని తెలిపారు. అలాగే కంటి శస్త్రచికిత్స అవసరమైన వారికి మంచిర్యాల ఆసుపత్రిలో శస్త్ర చికిత్సలు చేయిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సాగర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, ఇన్‌చార్జి గాండ్ల సమ్మయ్య కౌన్సిలర్లు పోగుల మల్లయ్య, పారుపల్లి తిరుపతి, జాడి శ్రీనివాస్, యువ నాయకులు గంగారపు సత్యపాల్, రామిడి లక్ష్మీకాంత్, బత్తుల శ్రీనివాస్, మనీ, దేవేందర్, కంటి వెలుగు డాక్టర్ పాటిల్ శ్యామల, మున్సిపల్ సిబ్బంది వసంత్, శ్రీను, ఆశా వర్కర్ తిరుమల, ఆర్పీ మంజుల పాల్గొన్నారు.

**జైపూర్ :** ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ ప్రజల సౌకర్యార్థం శుక్రవారం స్థానికంగా కంటి వెలుగు పరీక్ష కేంద్రం ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ నామాల సత్యవతి తిరుపతి అన్నారు. ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బాల్క సుమన్ సహాయ సహకారంతో ఏర్పాటు చేసిన కంటి వెలుగు పరీక్ష కేంద్రాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏప్రిల్ 13 వరకు గ్రామ పంచాయతీ పరిధిలో శిబిరం కొనసాగుతుందన్నారు. 18 సంవత్సరాల వయస్సు పైబడిన వారు కంటి సమస్యల పరిష్కారం కోసం స్థానికంగా కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. సమస్య తీవ్రతను బట్టి వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని, అసరమైన వారికి శస్త్ర చికిత్సలు చేయిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ పెద్దల బాపు, ఉప సర్పంచ్ తంగళ్లపల్లి వెంకటేశం, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



నవతెలంగాణ-రామకృష్ణాపూర్

20వ వార్డుకు చెందిన జోగుల రాజేశ్వరికి ఆ వార్డు కౌన్సిలర్ అనిల్‌రావు ఆధ్వర్యంలో చైర్మన్ జంగం కళ శుక్రవారం సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ.30వేల చెక్కు అందజేశారు. చెక్కును త్వరగా అందజేసేందుకు కృషి చేసిన ప్రభుత్వ విప్ బాల్క సుమన్‌కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఎర్రం విద్యాసాగర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, పట్టణ ఇంచార్జ్ గాండ్ల సమ్మయ్య, కౌన్సిలర్లు జాడి శ్రీనివాస్, రేవల్లి ఓదెలు, యువ నాయకులు గంగారపు సత్యపాల్ పాల్గొన్నారు.

## వారసంత వేలం రూ.9.87లక్షలు

నవతెలంగాణ - వాంకిడి

మండల కేంద్రంలో శుక్రవారం వారసంత వేలం పాట నిర్వహించారు. ఈ వేలంలో ఇద్దరు వ్యక్తులు పాల్గొనగా తెగాపూర్ గ్రామానికి చెందిన కమలాకర్ రూ.9.87 లక్షలకు పాట పాడి వేలం దక్కించుకున్నాడు. గ్రామ పంచాయతీ నిబంధనల మేరకే మార్కెట్ విక్రయదారుల నుండి రొక్కం వసూలు చేయాల్సి ఉంటుందని సర్పంచ్ తుకారాం తెలిపారు.

## ఉచిత వైద్య శిబిరానికి స్పందన




నవతెలంగాణ-జైపూర్

మండలంలోని రామారావుపేట్ గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి స్పందన లభించింది. కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి వైద్యులతో శుక్రవారం గ్రామానికి చెందిన సల్లూరి సమ్మయ్య 7వ వర్ధంతిని పురస్కరించుకుని సల్లూరి సాగర్, శ్రీకాంత్ ఆధ్వర్యంలో 500 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ నామాల సత్యవతి తిరుపతి, ఎంపీటీసీ పెద్దల బాపు మాట్లాడుతూ గ్రామానికి చెందిన సల్లూరి సమ్మయ్య కుటుంబ సభ్యులు తమవంతుగా సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెడికవర్ ఆసుపత్రి అడ్మినిస్ట్రేటివ్ గుర్రం కిరణ్, వైద్యులు కిరణ్ కుమార్, నాగరాజు, ప్రతిష్టరావు, రామచంద్రు, గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ నామాల శ్రీనివాస్, కోఆప్షన్ సభ్యులు పోగుల ప్రవీణ్‌కుమార్, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు దుర్గం రాజ్‌కుమార్, ఉపాధ్యక్షులు దుర్గం శ్యామ్, పోగుల రాజేశ్ పాల్గొన్నారు.

## నెల రోజుల సెలవులో ఎంఈఓ

నవతెలంగాణ - కాసిపేట

మండల విద్యాధికారి దామోదర్‌రావు నెల రోజుల పాటు సెలువులు పెట్టారు. వ్యక్తిగత కారణాలతో నెల రోజుల పాటు సెలువు పెట్టడంతో ఇన్‌చార్జి ఎంఈవోగా తాండూర్ ఎంఈవో ప్రభాకర్‌ను నియమిస్తూ జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు ఉత్తర్వులు జారీ చేశారు.

## 3న జడ్పీ స్థాయీ సంఘాల సమావేశం

నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఈ నెల 3న జిల్లా పరిషత్ స్థాయీ సంఘాల సమావేశాలు నిర్వహిస్తామని సీఈవో రత్నమాల ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని శాఖల ఉన్నతాధికారులు వారికి కేటాయించిన సమయంలో సమావేశానికి హాజరుకావాలని పేర్కొన్నారు. ఉదయం 10.30కు ప్రణాళిక, ఆర్థిక, పనుల స్థాయి కమిటీ, 12.30 కు గ్రామీణ అభివృద్ధి, 1.30కు వ్యవసాయం, 3గంటలకు విద్య, వైద్యం, 4కు మహిళ శిశు సంక్షేమం, 5గంటలకు సాంఘిక సంక్షేమంపై సమావేశాలుంటాయని తెలిపారు. అధికారులు అన్ని రకాల రికార్డులతో సిద్ధంగా ఉండాలని సూచించారు.

## స్వయం ఉపాధి శిక్షణలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

స్వయం ఉపాధి శిక్షణలను మహిళలు సద్వినియోగం చేసుకుంటూ ఆర్థికంగా ఎదగాలని ఐసీడీఎస్ డీబ్ల్యూఓ మిల్కా అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సాయి వైకుంఠ ట్రస్ట్ భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ట్రస్ట్ అధ్వర్యంలో మగ్గం, టేలరింగ్ ఎంబ్రాయిడరీ కోర్సులలో మూడు నెలల ఉచిత శిక్షణ పూర్తి చేసుకున్న 120 మంది మహిళలకు సర్టిఫికేట్‌లను అందచేశారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ పీడీ మిల్కా మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదిగేలా సాయి వైకుంఠ ట్రస్ట్ ద్వారా శిక్షణలు అందించడం పట్ల అభినందనలు తెలియచేశారు. ఇటువంటి ఉచిత శిక్షణలు సద్వినియోగం చేసుకోవాలని మహిళలకు దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ జనరల్ సెక్రటరీ రఘువీర్ యాదవ్, సల్ల విజయ్ బాబు, శ్రీనివాస్, నవీన్ యాదవ్, స్వప్నిల్, హరీష్, లక్ష్మి, శ్రావణి, పూజ రాథోడ్, శ్రావణి పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి సీఎం కేసీఆర్ పెద్దపీట

నవతెలంగాణ-ఉట్నూర్

విద్యాభివృద్ధికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేష్ అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకుల పాఠశాలలు, ఇతర ప్రభుత్వ పాఠశాలలు, కళాశాల్లో నాణ్యమైన విద్య, భోజన, వసతి కల్పిస్తూ మంచి విద్యను అందించేల కృషి చేస్తున్న ఏకైక సీఎం కేసీఆర్ అని కొనియాడారు. అదే విధంగా ఆశ్రమ పాఠశాలల్లో పని చేస్తున్న సీఆర్టీలకు వేసవి సెలవుల్లో కూడా వేతనాలు చెల్లెంచేలా సీఎం ఆదేశాలు జారీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నమని అన్నారు. మునుముందు మరింత అభివృద్ధి చేసేల కేసీఆర్ ప్రభుత్వం తగు కార్యచరణ చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ మండల అధ్యక్షులు తన్నీరు సతీష్, నాయకులు భీమన్న, సోషల్ మీడియా నాయకులు బాబా శ్యామ్, క్రాంతి, శేఖర్, విద్యార్థులు, ఉన్నారు.

## పది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌ల పంపిణీ

నవతెలంగాణ-బోథ్

మండలంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో పదో తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఎలుక రాజు ఆధ్వర్యంలో స్థానిక జెడ్పీటీసీ సంధ్యారాణి చేతుల మీదుగా ప్యాడ్‌లు పెన్నులు పంపిణీ చేశారు. అలాగే పదో తరగతి పరీక్షలను విద్యార్థులు ఉన్నత చదువులు చదివి మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు తనవంతు రూ.5వేలు బహుమతిగా అందజేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంఈఓ భూమారెడ్డి, ప్రధాన ఉపాధ్యాయులు పీల్లి కిషన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ సంజీవరెడ్డి, నాయకులు రమణాగౌడ్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

**ఆదిలాబాద్‌టౌన్ :** మున్సిపల్ మాజీ చైర్మెన్ స్వర్గీయ లాలా రాధేశ్యాం స్ఫూర్తితో ఆయన ఆశయాలకు అనుగుణంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు లాలా రాధేశ్యాం వెల్ఫేర్ సొసైటీ సభ్యులు పేర్కొన్నారు. శుక్రవారం పదో తరగతి పరీక్షల నేపథ్యంలో పట్టణంలోని పలు పాఠశాలల్లో సొసైటీ ద్వారా పరీక్షా ప్యాడ్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఈ పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించాలని అన్నారు. కార్యక్రమంలో సొసైటీ సభ్యులు లాలా మున్నా లాలా అర్జున్, అభిలాష్, కైలాష్, అక్షయ్, ప్రేమ్ పాల్గొన్నారు.

## న్యాయవాద గుమాస్తాల సంఘం అధ్యక్షునిగా ప్రభాకర్

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

న్యాయవాద గుమాస్తాల సంఘం అధ్యక్ష పదవికి శుక్రవారం ఎన్నికలను నిర్వహించారు. ఆదిలాబాద్ పట్టణంలోని జిల్లా న్యాయస్థాన ప్రాంగణంలో ఎన్నికలను నిర్వహించగా 25 మంది న్యాయవాద గుమాస్తాలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అధ్యక్ష పదవికి ప్రభాకర్, గణేష్‌రెడ్డిలు పోటీ పడగా ప్రభాకర్ ఒక్క ఓటు ఆధిక్యంతో విజయం సాధించారు. ఎన్నికల అధికారులుగా అరుగుల అశోక్, వినోద్ రెడ్డి వ్యవహరించగా పోలింగ్, ఓట్ల లెక్కింపు ప్రక్రియను వారు పర్యవేక్షించారు. అనంతరం నూతనంగా అధ్యక్ష పదవికి ఎన్నికైన ప్రభాకర్‌కు బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్రాల నగేష్ శుభాకాంక్షలు తెలియచేశారు. సంఘం పూర్తి కార్యవర్గాన్ని సోమవారం ప్రకటిస్తామని నూతన అధ్యక్షులు ప్రభాకర్ తెలిపారు.

## వారసంతకు రూ.2.60లక్షల ఆదాయం

నవతెలంగాణ-నార్నూర్

మండల కేంద్రంలో బుధవారం నిర్వహించే వారసంతకు శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో వేలం పాట నిర్వహించారు. 2023 సంవత్సరానికి సంబంధించిన ఈ వేలం పాట నిర్వహించగా మండల కేంద్రానికి చెందిన బానోత్ సేవాగ్ రూ.2లక్షల 60వేలు వేలం పాట పలికి వరసంతను సొంతం చేసుకున్నారు. దీనితో పంచాయతీకి రూ.2 లక్షల 60వేలు ఆదాయం చేకూరిందని, వేలం పాటలో స్థానిక సర్పంచ్ గజానంద్ నాయక్, ఎంపీఓ స్వప్న శీలా, పీఏసీఎస్ ఇన్‌ఛార్జి చైర్మెన్ సురేష్ ఆడే, ఉపసర్పంచ్ మహేందర్, కార్యదర్శి దినేష్ ఉన్నారు.

## కనకపూర్‌లో ట్రాన్స్‌ఫార్మర్ దొంగతనం

నవతెలంగాణ-లక్ష్మణచాంద

మండలంలోని కనకాపూర్ గ్రామ శివారులో పంటపొలాల్లో గురువారం రాత్రి 25 కేవీల ట్రాన్స్‌ఫార్మర్‌లు-5, 16 కేవీల ట్రాన్స్‌ఫార్మర్-1 మొత్తం 6 ట్రాన్స్‌ఫార్మర్‌లు దొంగతనానికి గురైనట్లు మండల విద్యుత్ శాఖ ఏఈ మహేష్ తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే సంఘటన స్థలాన్ని పరిశీలించి, పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఏఈ పేర్కొన్నారు. నిందితులను త్వరగా పట్టుకొని రైతులకు మేలు చేయాలని ఎస్సై రాహుల్ గైక్వాడ్‌ని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఎస్సైకి విన్నవించారు. రైతు సోదరులు అనునిత్యం అప్రమత్తంగా ఉండాలని ఏఈ రైతులకు సూచించారు.

## సర్పంచ్, కార్యదర్శులకు అవార్డులు

నవతెలంగాణ-జైనూర్

దీన్ దయాళ్ ఉపాధ్యాయ శతత్ వికాస్ అవార్డులను గిరిజన గ్రామపంచాయతీ సర్పంచ్‌లు, కార్యదర్శులు శుక్రవారం హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ అగ్రికల్చర్ యూనివర్సిటీలో ఈ అవార్డులను అందుకున్నారు. ఈ అవార్డులను అందుకున్న వారిలో జైనూర్ మండలంలోని మార్లావాయి గ్రామ పంచాయతీ సర్పంచ్ కనక ప్రతిభ వెంకటేశ్, కార్యదర్శి మనోజ్‌కుమార్, దుబ్బగూడ సర్పంచ్ మడావి భీంరావు, కార్యదర్శి ప్రేమ్‌సాగర్, జంగాం సర్పంచ్ కుమ్ర శ్యాంరావు, కార్యదర్శి చెన్న మధు, సిర్పూర్(యు) మండలంలోని పాముల్‌వాడ సర్పంచ్ పెందూర్ నాగోరావు, కార్యదర్శి సోయం దేవ్‌రావు, మహగాం సర్పంచ్ పద్మ, కార్యదర్శి రాజ్‌కుమార్, లింగాపూర్ మండలంలోని కొత్తపల్లి(సి) సర్పంచ్, కార్యదర్శులకు అవార్డులు పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, మున్సిపల్ శాఖ మంత్రి తారకరామారావు, కార్మికుల మంత్రివర్యులు మల్లారెడ్డి చేతులమీదుగా ఉత్తమ గ్రామ పంచాయతీలుగా అవార్డులు దక్కించుకున్నారు. ఏజెన్సీ ప్రాంతంలోని ప్రభుత్వ 9 పథకాల్లో ఉత్తమ సేవలందించినందుకు అవార్డులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, డీఆర్‌డీఓ సురేందర్, డీపీఓ రమేష్, జైనూర్ ఎంపీడీఓ ప్రభుదయ పాల్గొన్నారు.

## సీఆర్టీల ఆధ్వర్యంలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-జైనూర్

తెలంగాణ రాష్ట్రంలో గిరిజన ఆశ్రమ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న సీఆర్టీలు కేసీఆర్ చిత్రపటానికి శుక్రవారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఆర్టీలకు రాష్ట్ర ప్రభుత్వం 12 నెలలకు కూడిన వేతనాల ఫైల్‌పై సీఎం కేసీఆర్ సంతకం చేయడం హర్షనీయమని అన్నారు. సీఆర్టీలకు 12 నెలల వేతనం ఇచ్చి ఆర్థికంగా అభివృద్ధి కోసం నవాకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సీఎం కేసీఆర్, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి రాథోడ్ సత్యవతి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో సీఆర్టీలు పార్వతి, లలిత, వామన్‌రావు, భీంరావు, రవి, రామారావు, సంతోష్, శ్రీనివాస్, శంకర్, వసంత్‌రావు పాల్గొన్నారు.



# అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకోవాలి: రాహుల్‌రాజ్

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్




డా.బీఆర్ అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకొని ఉన్నతంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పీఎస్ అన్నారు. శుక్రవారం స్థానిక టీటీడీసీ సమావేశ మందిరంలో దళితబంధు లబ్ధిదారుల అవగాహన, ముఖాముఖీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళితుల అభ్యున్నతికి దళితబంధు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి లబ్ధిదారులను ఎంపిక చేసి ఆర్థికంగా ఎదిగేందుకు ప్రతి కుటుంబానికి రూ.10 లక్షల చొప్పున మంజూరు చేయడం జరిగిందని అన్నారు. అట్టి నిధులతో లబ్ధిదారుని ఇష్టానుసారం, అనుభవం మేరకు యూనిట్‌ను స్థాపించుకొని ఆర్థికంగా ఎదగాలని అన్నారు. ప్రతి నియోజకవర్గానికి తొలివిడతలో వందమంది లబ్ధిదారుల చొప్పున, ఆదిలాబాద్ జిల్లాలో 249 మందిని ఎంపిక చేసి యూనిట్లను స్థాపించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో సుమారు రూ.1.30 లక్షల మంది దళిత కుటుంబాలు ఉన్నాయని అన్నారు. మొదటి దశలో ఎంపిక చేయడం లబ్ధిదారుల అదృష్టమని, ఎంతోమంది దళిత కుటుంబాలు దళితబంధు కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. స్థాపించిన యూనిట్‌ను బాధ్యతతో కష్టపడి పనిచేసి ఆర్థిక స్తోమతను పెంపొందించుకోవాలని అన్నారు. వచ్చే అంబేద్కర్ జయంతి నాటికీ ప్రతి ఒక్కరూ సూట్‌ను వేసుకోవాలని అన్నారు. అంతకుముందు సూట్‌కు ఉన్న విలువలను కలెక్టర్ వివరిస్తూ, విద్యాపరంగా, సామజిక పరంగా ఎదిగిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని అన్నారు. ఆయన ఆశించిన దళిత సంక్షేమానికి ప్రభుత్వం తోడ్పాటు అందించిన విధంగా ప్రతి ఒక్క దళిత కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు. ప్రతి ఒక్క కుటుంబంలోని పిల్లలు విద్యావంతులు కావాలని, ఉన్నత స్థానాల్లో నిలవాలని అన్నారు. దళితబంధు లబ్ధిదారులు ప్రతి నెల కొంత సొమ్ము పొదుపు చేసుకోవాలని, లబ్ధిదారులు ప్రతినెల రూ.50 వేల ఆదాయం పొందేలా యూనిట్‌ను నడిపించుకోవాలని అన్నారు. అయిదారు సంవత్సరాల అనంతరం కుటుంబానికి అవసరమైనవి కొనుగోలు చేసుకోవాలని సూచించారు. వ్యాపార అభివృద్ధి ద్వారా కుటుంబం ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందే విధంగా ప్రతి లబ్ధిదారుడు కంకణ బద్దుడు కావాలని అన్నారు. తద్వారా ప్రభుత్వ ఆశయ లక్ష్యాన్ని సాధించాలని అన్నారు. అంతకుముందు పలువురు లబ్ధిదారులతో కలెక్టర్ మాట్లాడారు. యూనిట్ నిర్వహణ సమయంలో ఏర్పడే ఇబ్బందులను సంబంధిత అధికారులతో సంప్రదించి సమస్యలను పరిష్కరించుకోవాలని అన్నారు. క్షేత్ర స్థాయిలో పంచాయతీ కార్యదర్శులు వారి పరిధిలోని దళితబంధు యూనిట్‌లను సందర్శించి వ్యాపార వృద్ధి, మార్కెటింగ్, సమస్యల పరిష్కారం వంటి అంశాలను పరిశీలించాలని అన్నారు. ఈ సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శంకర్, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారిణి సునీత కుమారి, ఎల్‌డీఎం భాస్కర్ ప్రసాద్, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ పద్మభూషణ్ రాజు, డెయిరీ అభివృద్ధి ఉప సంచాలకులు మధుసూదన్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి కిషన్, ఆర్టీసీ ఆర్ఎం జానీరెడ్డి, వ్యవసాయం, రవాణా, తదితర శాఖల అధికారులు, లబ్ధిదారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యం




నవతెలంగాణ-బేల

గ్రామ కమిటీల సభ్యులు క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమవుతూ రానున్న ఎన్నికలకు సిద్ధం కావాలని, సీఎం కేసీఆర్ సారథ్యంలోని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల తీరును వివరించడంతో సహా కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందుంచాలని ఎమ్మెల్యే జోగురామన్న అన్నారు. శుక్రవారం మండలంలోని సదల్‌పూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమ్మేళనంలో కార్యకర్తలకు, నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే జోగురామన్న మాట్లాడుతూ త్వరలో జరగనున్న ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని అన్నారు. సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల తీరును, ఇంటింటికి అందుతున్న ప్రభుత్వ పథకాల ఫలాల సరళిని తెలియజేయాలని సూచించారు. కేంద్రం ప్రభుత్వం సామాన్యులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న విధానాన్ని సైతం ప్రజల ముందుంచాలని పేర్కొన్నారు. ఇటీవల భారీగా పెరిగిన గ్యాస్, నిత్యావసర సరకుల ధరలు, పెట్రోల్, డీజిల్ ధరలు రెండు కోట్ల ఉద్యోగాలు. ప్రజల జీరో అకౌంట్లలో రూ.15 లక్షల రూపాయలు వేస్తామంటూ జనాన్ని మభ్యపెడుతుందన్నారు. ఇదేవిధంగా కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని అన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్న రాష్ట్ర ప్రభుత్వ పనితీరుపై, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వ ధోరణిపై చర్చ జరగాలని అన్నారు. పార్టీ మండల అధ్యక్షులు ప్రమోద్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గంబీర్ ఠాక్రే, గ్రంథాలయ సంస్థ చైర్మెన్ రౌత్ మనోహర్, నాయకులు సతీష్ పవార్, దేవన్న, మస్కే తేజ్ రావు, పెందుర్తి శారద, ఎంపీటీసీ అరుణ్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌తోనే దేశాభివద్ధి

- ఆత్మీయ సమ్మేళనంలో మాజీ ఎమ్మెల్సీ నారదాసు

నవతెలంగాణ-లక్సెట్టిపేట్



బీఆర్ఎస్‌తోనే దేశాభివృద్ధి సాధ్యమని మంచిర్యాల, ఆసిఫాబాద్ నియోజకవర్గాల బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని స్థానిక ఎస్‌పీఆర్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ పార్టీ అధాని, అంబానీ లాంటి కార్పొరేట్లకు కొమ్ముకాస్తుందని మండిపడ్డారు. బీజేపీ, కాంగ్రెస్‌ల మాటలు ప్రజలు నమ్మవద్దని కోరారు.ప్రతి కార్యకర్త ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. అంతకుముందు ఎమ్మెల్యే దివాకర్ రావు మాట్లాడుతూ పేకాట, మద్యంపై ఆధారపడి రాజకీయం చేసే ప్రేమ్‌సాగర్ రావుకు ప్రజల బాధలు ఎలా అర్థం అవుతాయని ప్రశ్నించారు. పదవుల్లో వున్నప్పుడు ప్రజలను ప్రేమ్ సాగర్ రావు పట్టించుకోలేదని విమర్శించారు. ప్రేమ్ సాగర్‌రావుపై తాను చేస్తున్న ఆరోపణలకు కట్టుబడి ఉన్నానని అవసరమైతే బహిరంగ చర్చకు ప్రేమ్ సాగర్‌రావు సిద్ధమా అని సవాల్ విసిరారు. అనంతరం నడిపల్లి ట్రస్ట్ చైర్మెన్ విజిత్ మాట్లాడుతూ గూడెం లిఫ్ట్ గురించి కాంగ్రెస్, బీజేపీలు రైతులను తప్పుదోవ పట్టిస్తున్నాయని మండిపడ్డారు. ప్రతి ఇంటికి అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందుతునట్లు పాదయాత్రలో ప్రజలు చెబుతున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ కాంతయ్య, వైస్ చైర్మెన్ శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పాదం శ్రీనివాస్, మండలాధ్యక్షుడు చిన్నయ్య, మాజీ ఎంపీపీ కట్ల చంద్రయ్య, మాజీ డీసీఎంఎస్ చైర్మెన్ శ్రీనివాస్‌రెడ్డి, రాజన్న, కౌన్సిలర్లు శ్రీకాంత్, సురేష్ నాయక్, నాయకులు గోళ్ల కాంతయ్య, మారిశెట్టి సుమన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేశ చరిత్రలో అత్యంత అవినీతిది మోడీ ప్రభుత్వం

- మాజీ ఎమ్మెల్యే ఇరవత్రి అనిల్
- కుట్రపూరితంగానే రాహుల్ గాంధీపై అనర్హత వేటు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఈ దేశ చరిత్రలోనే అత్యంత అవినీతి ప్రభుత్వం ఏదైనా ఉందా అంటే అది నరేంద్ర మోడీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వమేనని మాజీ ఎమ్మెల్యే విప్ ఇరవత్రి అనిల్ అన్నారు. శుక్రవారం డీసీసీ అధ్యక్షుడు సాజిద్ ఖాన్ అధ్యక్షతన ఆయన నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో అనిల్ మాట్లాడారు. ప్రపంచ కార్పొరేట్ చరిత్రలో అతిపెద్ద అదాని స్కాంపై విచారణకు మోడీ ప్రభుత్వం ఎందుకు భయపడుతుందన్నారు. గతంలో అవినీతి ఆరోపణలపై విచారణ చేయించి, సొంత పార్టీకి చెందిన మంత్రులను సైతం జైలుకు పంపిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని అన్నారు. అధాని కుంభకోణం బయటపడిన ఆధానీ కంపెనీలలో పీఎఫ్ సొమ్ముతో పెట్టుబడి పెట్టించడం ద్వారా చిరుద్యోగుల పొదుపు సొమ్ముతో మోడీ ప్రభుత్వం చెలగాటమాడుతుందని అన్నారు. ఆధాని అవినీతిపై, పార్లమెంట్‌లో ప్రధానిని నిలదీసినందుకే రాహుల్ గాంధీపై అనర్హత వేటు వేశరని అన్నారు. రాహుల్ గాంధీని పప్పు అన్నారు. ఇప్పుడు రాహుల్ గాంధీని చూస్తే భయపడిపోతున్నారని అన్నారు. రాహుల్ గాంధీ ప్రశ్నలకు సమాధానం చెప్పే దమ్ముందా అంటూ బీజేపీ నాయకులను ప్రశ్నించారు. రాహుల్ గాంధీ లోక్‌సభలో అధానీ, మోదీ మధ్య సంబంధాన్ని తీవ్రస్వరంతో ప్రశ్నించిన తర్వాత పూర్ణేశ్ మోదీ తిరిగి రంగప్రవేశం చేశారు. ఆగమేఘాల మీద గుజరాత్ హైకోర్టులోని తన స్టే అభ్యర్థనను ఫిబ్రవరి 16న ఉపసంహరించుకున్నారని అన్నారు. హైకోర్టులో స్టే ఉపసంహరించుకున్న 11 రోజులలోనే అంటే, ఫిబ్రవరి 27న కోర్టులో విచారణలు తిరిగి ప్రారంభమయ్యాయని, విచారణ ప్రారంభమైన 25 రోజులలో అంటే మార్చి 23న కోర్టు రాహుల్ గాంధీని దోషిగా నిర్ధారించి, ఏకంగా రెండేండ్ల గరిష్ట శిక్ష విధించిందని పేర్కొన్నారు. దేశ చరిత్రలో ఇప్పటిదాకా పరువు నష్టం కేసులో ఇప్పటివరకు ఎవరికి శిక్ష పడలేదన్నారు. గుజరాత్ కోర్టు తీర్పు ఇచ్చింది గుజరాతి భాషలో అయితే ఆ తీర్పును తర్జుమా చేయడానికి కనీసం 24 గంటల సమయం పడుతుందని తెలిపారు, కనీసం రాహుల్ గాంధీ కోర్టు తీర్పు చదవలేదన్నారు కానీ 24 గంటల్లోనే లోక్‌సభ సెక్రటేరియట్ ఆయనను అనర్హుడిగా ప్రకటించిందని పేర్కొన్నారు. ఇది అప్రజాస్వామిక, నిరంకుశ, నియంతృత్వ చర్య అని బీజేపీ తీరుపై మండిపడ్డారు. ఈ సందర్భంగా సాజిద్ ఖాన్ మాట్లాడుతూ రాహుల్ గాంధీకి రెండేండ్ల జైలు శిక్ష విధించడం, మరునాడే లోక్‌సభ సెక్రటేరియట్ ఆయనపై అనర్హత వేటు వేయడం పథకం ప్రకారమే కుట్రపూరితంగా జరిగిందన్నారు. పార్లమెంటులో ఆధాని అవినీతిని ప్రశ్నించినందుకే రాహుల్ గాంధీపై అనర్హత వేటు వేశారని మోదీ ప్రభుత్వ చర్యలకు భయపడేది లేదని ఆధానీ ఆర్థిక అవకతవకలపై జేపీసీ విచారణ చేసే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాడుతూ ఉంటుందని తెలిపారు. సమావేశంలో కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వేడ్మ భోజ్జు పటేల్, బోథ్ నియోజకవర్గ నాయకులు ఆడే గజేందర్, డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ భూపెల్లి శ్రీధర్, పట్టణ అధ్యక్షుడు గుడిపెల్లి నగేష్, ఎస్సీ సెల్ రాష్ట్ర వైస్ చైర్మెన్ కొమ్ము విజయ్, జిల్లా ఎస్టీ సెల్ చైర్మెన్, సెద్మకి ఆనందరావ్, జిల్లా సేవాదల్ చైర్మెన్ భేదోడ్కర్ మోతీరాం, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు రంగినేని శాంతన్ రావ్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ ముఖ్య నాయకులు ఉన్నారు.



## ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని ఎమ్మార్పీఎస్ ధర్నా

నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్

ఎస్సీ వర్గీకరణను వెంటనే చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ శుక్రవారం మహాజన సోషలిస్టు పార్టీ నాయకులు శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో బీజేపీ పార్టీ వైఖరిని నిరసిస్తూ ఆ పార్టీకి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ర్యాలీగా కలెక్టరేట్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా కోఆర్డినేటర్ కూడాల స్వామి మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి వస్తే వంద రోజులలో వర్గీకరణ చేస్తామని ప్రగల్భాలు పలికిన బీజేపీ మాట తప్పిందని ఆరోపించారు. బీజేపీ వాగ్దానం చేసి 8 సంవత్సరాలు గడుస్తున్న వర్గీకరణ విషయంలో ఆ పార్టీది ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మాయ మాటలతో నిర్లక్ష్యం వహిస్తూ మాదిగ దాని ఉపకులాలను అడుగడుగున మోసగించిందని ధ్వజమెత్తారు.

బీజేపీ పార్టీ మూల సిద్ధాంతకర్త దీన్ దయాల్ అంత్యోదయ ప్రతి ఒక్కరికి రాజ్యాంగబద్ధంగా ప్రతీ అవకాశ ఫలం అందాలని ఆకాంక్షించారని గుర్తు చేశారు. ఆయన కన్న కలలకు, సిద్ధాంతానికి వ్యతిరేకంగా బీజేపీ వ్యవహరించడం బాధాకరమని అన్నారు. తమ 28 ఏండ్ల దండోరా ఉద్యమానికి ప్రతి సందర్భంలోనూ బీజేపీ నాయకులు గల్లి నుంచి ఢిల్లీ వరకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ లేఖలు రాశారని గుర్తు చేశారు. తీరా అధికారంలోకి వచ్చాక మాత్రం మౌనం వహించడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. తక్షణమే ఇచ్చిన మాట ప్రకారం ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో షెడ్యూల్ కులాల రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి, వెంటనే మాదిగ దాని ఉపకులాలకు న్యాయం చేయాల్సిందిగా డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తెలంగాణ దక్షిణాది రాష్ట్రాలలో బీజేపీ మాదిగల నుండి రాజకీయ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా జిల్లా కో కన్వీనర్ కాంబ్లే బాలాజీ, ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ అరెల్లి మల్లేష్, కరెం రవి, దాసరి రాం ప్రసాద్, అరేపల్లి గణేష్, ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ బరుకుంట సుభాష్, కొల్లూరి గంగయ్య బానస రవి, ఎంఎస్ఎఫ్ జిల్లా కో కన్వీనర్ పసుల శ్రీకాంత్, ఆయా మండలాల నాయకులు చిట్టి రవి, సుంకే అనిల్, దర్శనాల జైపాల్, పరుశురాం, రాజశేఖర్, శ్రీకాంత్, గంగయ్య పాల్గొన్నారు.

## హాస్టల్‌లో అగ్నిప్రమాదం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఉమెన్స్ హాస్టల్‌లో ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. అగ్నిమాపక శాఖాధికారి కేశవులు తెలిపిన వివరాల ప్రకారం.. జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్‌స్టాండ్ సమీపంలోని ఓ ఉమెన్స్ హాస్టల్‌లో శుక్రవారం ఉదయం ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. హాస్టల్లోని ఒక రూమ్‌లో పూజకు వెలిగించిన దీపంతో అగ్ని ప్రమాదం జరిగిందని తెలిపారు. సమాచారం తెలుసుకున్న అగ్నిమాపక శాఖ అధికారులు ఫైర్ ఇంజన్ సాయంతో మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. సకాలంలో స్పందించడంతో పెను ప్రమాదం తప్పిందని తెలిపారు. దీంతో విద్యార్థులు, వార్డెన్ ఊపిరి పీల్చుకున్నారు. ఇందులో ఫైర్ స్టేషన్ ఆఫీసర్ శివాజీ, అగ్నిమాపక సిబ్బంది ఉన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్‌కు సన్మానం

నవతెలంగాణ-నార్నూర్

మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్ అర్క మోతిరామ్‌ను నాయకులు శాలువాతో సన్మానం చేశారు. ప్రజలకు రెవెన్యూ పరంగా ఉన్న సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయాలని కోరారు. సన్మాన కార్యక్రమంలో పీఏసీఎస్ ఇన్‌ఛార్జీ చైర్మెన్ సురేష్ ఆడే, స్థానిక సర్పంచ్ గజానంద్ నాయక్, ఖాసీం, షేక్ సత్తార్, మహేందర్, రెవెన్యూ సిబ్బంది అల్లా సింగ్ ఉన్నారు.

## టీఎస్‌పీఎస్సీ చైర్మెన్‌ను తొలగించాలి

- ముధోల్‌లో రిలే నిరాహార దీక్ష

నవతెలంగాణ-ముధోల్

టీఎస్‌పీఎస్సీ చైర్మెన్‌ను తొలగించాలని బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్ష చేపట్టారు. గ్రూప్-1 పేపర్ లీకేజీకి సంబంధించిన బాధ్యులను తొలగించి, కమిటీని రద్దు చేయాలని ముధోల్ నియోజకవర్గ బీఎస్పీ ఇన్‌చార్జీ దేవిదాస్ అన్నారు. సీబీఐ చేత విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ అధ్యక్షుడు రవికుమార్, ఉపాధ్యక్షుడు మధుకర్, రాజు, సునీల్ పాల్గొన్నారు.

## వారసంత వేలం

నవతెలంగాణ-సిరికొండ

మండల కేంద్రంలో ప్రతి శుక్రవారం నిర్వహించే వారసంతకు వేలం పాట నిర్వహించారు. రాంకిషన్ రూ.లక్షా 30వేలకు వేలంలో దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ హతుల్ కుమార్, సర్పంచ్ నర్మద, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను ప్రోత్సహించడానికే పోషణ్ అభియాన్

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను ప్రోత్సహించడమే లక్ష్యంగా పోషణ్ అభియాన్ కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఐసీడీఎస్ సీడీపీఓ వనజ అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని పంజేషా నెంబర్-2 అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ మాసంలో భాగంగా పోషన్ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక కౌన్సిలర్ రాజేష్‌తో కలిసి సీడీపీఓ పోషకారంపై గర్భిణీలు, కిషోర బాలికలకు అవగాహన కల్పించారు. ఆరోగ్య వంతమైన జీవితం కోసం గర్భినీలు, బాలింతలు, కిషోర బాలికలు పోషకాలు అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవాలని సీడీపీఓ వనజ తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు హేమలత, సంగీత, సంధ్యా, భూదేవి, రాజశ్రీ, మల్లికాంబ, విమల పాల్గొన్నారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

నవతెలంగాణ-నార్నూర్

యోగతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఇన్‌ఛార్జీ సీడీపీఓ ఉమా అన్నారు. శుక్రవారం పోషణ పక్షోత్సవ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంతో పాటు తాడిహత్నూర్ సెక్టార్ పరిదిలోని అంగన్‌వాడీ టీచర్లకు యోగ చేయించారు. యోగతో ఆరోగ్యానికి కలిగే ప్రయోజనాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ ప్రదీపిక, దురే వందన, నైతం లక్ష్మి, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ అనిల్ కుమార్, అంగన్‌వాడీ టీచర్‌లు ఉన్నారు.

## శ్రీరామనవమి శోభాయాత్ర విజయవంతం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

శ్రీరామనవమి సందర్భంగా శ్రీరామనవమి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో చేపట్టిన శోభయాత్ర విజయవంతమైనట్లు ఉత్సవ సమితి అధ్యక్షుడు రాళ్ల బండి మహేందర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. శోభాయాత్రకు సహకరించిన పోలీస్ యంత్రాంగానికి, మీడియాకు, విజయవంతం చేసిన హిందూ బంధువులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఇలాగే హిందువులందరూ ఐక్యతగా ఉండి ప్రతి చిన్న విషయంలో అందరూ ఐక్యత చూపెట్టాలని అన్నారు. కార్యక్రమంలో ఉత్సవ సమితి నాయకులు గంద్రత్ మహేందర్, సాయి సురేందర్, మనోజ్ పవర్, అభియాదవ్, సూర్యకిరణ్, లాలా అర్జున్, సచిన్, చాణిక్య నిఖిల్ ఉన్నారు.

## అమ్మవారి సన్నిధిలో ప్రముఖుల పూజలు

నవతెలంగాణ-బాసర

సరస్వతి దేవి అమ్మవారి సన్నిధిలో శుక్రవారం పలువురు ప్రముఖులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. రాష్ట్ర మహిళా సంక్షేమ శాఖ చైర్మెన్ ఆకుల లలిత, నిర్మల్ జిల్లా జెడ్పీ చైర్మెన్ విజయలక్ష్మి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి సన్నిధిలో వీరిచే ఆలయ అర్చకులు పత్యేక కుంకుమారిచన పూజలు జరిపించి హారతి నిచ్చి ఆశీర్వదించారు. ఆలయ అధికారులు శాలువాతో పట్టు వస్త్రాలు అమ్మవారి ప్రసాదాలు అందజేశారు. వీరి వెంట ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.